# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ · జనం · జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 255, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -13 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్...
# ముగ్గురు నక్సల్స్ మృత్యువాత



- బీజాపూర్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు గుర్తింపు
- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

## భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు..!



న్యూఢిల్లీ : : మరో రెండు వారాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించుకునేందుకు భారత్ సిద్ధమవుతోంది. జనవరి 26న దేశ రాజధాని ఢిల్లీలో జరగనున్న ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో హాజరుకానున్నట్లు తెలుస్తోంది. భారత్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. రిపబ్లిక్ డే వేడుకల ముఖ్య అతిథికి సంబంధించి ఎప్పుడైనా కొన్ని నెలల ముందే ప్రకటన వెలువడేది. కానీ ఈసారి మాత్రం ఇంకా ప్రకటన రాలేదు.

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్



- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం

## పీ4 విధానంపై ఈ సంక్రాంతికి
# తొలి అడుగు పడాలి: సీఎం చంద్రబాబు ప్రకటన

### ప్రతి ఒక్కరి సంకల్పంతో జీరో పావర్టీ- పీ4 విధానం



- మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి...
- ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్- పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు
- సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం
- పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ ను ఆవిష్కరించాం
- ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం
- పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్దంగా ఉన్నాం

*నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు.*

అమరావతి : జీరో పావర్టీ విధానంపై తన ఆలోచనలు, అభిప్రాయాలు చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్- పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందని తెలిపారు. మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ వ్యాఖ్యానించారు. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానంలో భాగస్వాములు అవ్వాలని మిగతా..2లో

## సమసమాజ స్థాపనలో యువశక్తి భాగస్వామి కావాలి : చంద్రబాబు



- యువశక్తి భాగస్వామి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు పిలుపునిచ్చారు
- యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ యువతకు శుభాకాంక్షలు తెలిపారు
- మీరు లక్ష్యాలను నిర్దేశించుకోండి. వాటిని చేరుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

## ఈ నెల 27న రాష్ట్రానికి ఖర్గే, రాహుల్



- సంవిధాన్ బచావో కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభ
- జనవరి నెలాఖరుకల్లా కార్పొరేషన్ పదవుల భర్తీ
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

## హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు... తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం



- ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి
- స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ
- కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన

హైదరాబాద్ : హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ మిగతా..2లో

## అవసరం ఉన్న చోట విపక్ష నేతల
# అనుభవాన్ని ఉపయోగించుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి

### కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుంది

- మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం
- తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ



హైదరాబాద్ : మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పుస్తకా విష్క రణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ... విపక్ష నేతలు అయినా సరే, వారి అనుభవం అవసరం అనుకుంటే తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పలు రాష్ట్రాల్లో అధికార, విపక్షాలు అని తేడా లేకుం డా అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుతున్నాయని అన్నారు. తనకు ఎటువంటి భేషజాలు ఉండవని, ఎవరి నుంచైనా సలహాలు తీసుకుంటానని స్పష్టం చేశారు. విద్యా సాగర్ రావు వంటి వ్యక్తుల అనుభవం రాష్ట్రానికి ఎంతో అవసరం అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేలా పాటుపడుతున్నామని అన్నారు. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదని... ప్రపంచ నగరాలతో అని తమ వైఖరిని చాటిచెప్పారు. కేంద్రం చేయూత అందిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పరిపూర్ణమవుతుందని... మెట్రో, ఆర్ఆర్ఆర్ అంశాల్లో సహకారం అందించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని రేవంత్ వెల్లడించారు.

## ఢిల్లీలో బీజేపీ గెలిస్తే జరిగేది అదే.. : జోస్యం చెప్పిన అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. డిసెంబర్ 7వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ఫిబ్రవరి 5వ తేదీనే పోలింగ్ కూడా నిర్వహించబోతున్నారు. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలు అన్నీ పెద్ద ఎత్తున హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో ఉన్నారు. మరోవైపు ఇతర పార్టీలను తక్కువ చేసేందుకు ఒకరిపై ఒకరు విపరీతమైన నేరారోపణలు చేసుకుంటున్నారు. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. బీజేపీ ఎన్నికల్లో గెలిస్తే ఢిల్లీలో జరగబోయేది అదే అంటూ జోస్యం చెప్పారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

## 'నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా..' - ప్రధాని మోదీ

- జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోనామార్గ్‌లో ప్రధాని మోదీ పర్యటనకు సంబం ధించిన ఏర్పాట్లను సమీక్షించారు
- టర్నెల్ ప్రారంభోత్సవం తర్వాత, సోనామార్గ్ ఏడాది పొడవునా పర్యాటకం కోసం తెరిచి ఉంటుంది
- ప్రధాని పర్యవేక్షణలో కాశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు
- సొరంగం దగ్గర బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రధానమంత్రి భద్రతా బృందం తన నిఘాలో తీసుకుంది
- ప్రధాని మోదీ ఇలా వ్రాశారు, 'నేను సోన్‌మార్గ్‌కు వెళ్లడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను



న్యూఢిల్లీ : శ్రీనగర్-లడఖ్ జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా సోన్‌మార్గ్‌లోని జెడ్-మోర్ టన్నెల్‌ను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం కాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆయన రాక కోసం ఇప్పటి నుంచే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

## కూటమి సర్కార్ కి
# రిటైర్మెంట్ గండం ?



అమరావతి : ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది అన్నది తెలిసిందే. ప్రతీ మంగళవారం రిజర్వ్ బ్యాంక్ కి వెళ్ళి సెక్యూరిటీ బాండ్లను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఉంది. గడచిన ఏడు నెలలుగా ఇదే జరుగుతోంది.

## తెలంగాణలో బీర్ల ధరల పెంపు, కొత్త బ్రాండ్లు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శనివారం (జనవరి 11న) రోజున ఎక్సైజ్ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ ప్రకటించగా.. రాష్ట్రంలో బీర్ల ధరల పెంపు, కొత్త బ్రాండ్లకు అనుమతి విషయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు సంబంధిత అధికారులతో రేవంత్ రెడ్డి చర్చించారు. దీంతో.. త్వరలోనే రాష్ట్రంలో కొత్త బ్రాండ్లతో పాటు ధరలు కూడా పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్...
# ముగ్గురు నక్సల్స్ మృత్యువాత

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని పోలీసులు ప్రకటించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల సంయుక్త బృందం యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని సుందర్‌రాజ్ వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. చనిపోయిన ముగ్గురు మావోయిస్టులు యూనిఫామ్‌లో ఉన్నారని వివరించారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. గతేడాది నవంబర్ నుంచి నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. 2025లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కలిపి ఇప్పటికే 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో అబూజ్‌మాడ్ ప్రాంతంలో మూడు రోజులపాటు జరిగిన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు నక్సల్స్ చనిపోయారు. జనవరి 6న ఈ ఆపరేషన్ ముగిసింది. ఇక జనవరి 9న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. జనవరి 3న రాయ్‌పూర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గతేడాది 2024లో రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 219 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

## భారత గణతంత్ర వేడుకలకు
## ముఖ్య అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు..!

మొదటి పేజి తరువాయి

ప్రబోవో సుబియాంటో న్యూఢిల్లీ పర్యటన తర్వాత పాకిస్థాన్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు గతంలో పాక్ మీడియా వెల్లడించింది. కానీ ప్రస్తుత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకాబోతున్న సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను వాయిదా వేసుకున్నారని ఇండోనేషియా మీడియా చెబుతోంది. ముఖ్యంగా భారత్ సలహా మేరకే ఆయన ఇస్లామాబాద్ పర్యటనను వాయిదా వేసుకున్నారని సమాచారం. భారత పర్యటనలో భాగంగా సుబియాంటో ప్రధాని నరేంద్రమోదీతో విస్తృత చర్చలు జరిపే అవకాశం ఉంది. రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు సంబంధించిన కీలక నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. గతేడాది ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ ముఖ్య అతిథిగా రాగా.. 2023లో ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్-సిసిని అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు.అంతకుముందు 2020లో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సొనారో, 2019లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018లో ఆసియాన్ దేశాలకు చెందిన 10 మంది నాయకులు వచ్చారు. 2017లో అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ రాగా.. 2016లో ఫ్రెంచ్ అప్పటి అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హొలాండే, 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనలో
## యువశక్తి భాగస్వామి కావాలి : చంద్రబాబు

అమరావతి : రాష్ట్ర పునర్నిర్మాణం,పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపనలో యువశక్తి భాగస్వామి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యువతకు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి, యువజన దినోత్సవం సందర్భంగా ట్వీటర్ వేదిక ద్వారా యువతకు శుభాకాంక్షలు తెలిపారు. ' శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీకు బానిస అవుతుందని' స్వామి వివేకానంద పిలుపును ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శక్తివంతమైన సోషల్ మీడియా, ఇంటర్ నెట్, ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా, అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. రాబోయే ఐదేళ్ళలో కూటమి ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు శ్రమిస్తున్నామని అన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, దేశంలో మొదటిసారిగా స్కిల్ సెన్సెస్ చేపడుతున్నామని వెల్లడించారు. మీరు లక్ష్యాలను నిర్దేశించుకోండి. వాటిని చేరుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

యువతకు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

స్వామి వివేకానంద జయంతి, యువజ దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ యువతకు శుభాకాంక్షలు తెలిపారు. వివేకానంద సూచించిన విధంగా ' లేవండి.. మేల్కొండి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి' పిలుపు నేటికీ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ఈ నెల 27న రాష్ట్రానికి ఖర్గే, రాహుల్

హైదరాబాద్: ఈనెల 27వ తేదీన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీలు రాష్ట్రానికి వచ్చే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. ఏఐసీసీ పిలుపు మేరకు నిర్వహించనున్న జైబాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సంవిధాన్ బచావో బహిరంగ సభకు వీరు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న వీలుకాకుంటే వచ్చే నెల మొదటి వారంలో ఖర్గే, రాహుల్‌లు వస్తారని అన్నారు. గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన ఇష్టాగోష్టి మాట్లాడుతూ, ఈనెలాఖరుకల్లా మిగిలిన కార్పొరేషన్ చైర్మన్లు, అన్ని కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి చేస్తారని, ఈ మేరకు కసరత్తు జరుగుతోందని చెప్పారు. దీంతో పాటు పార్టీ కార్యవర్గాన్ని కూడా ఈ నెలాఖరుకు ప్రకటిస్తామని చెప్పారు. ఈసారి టీపీసీసీకి ముగ్గురు లేదా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు ఉంటారని, ఎంతమందికి ఆ పదవి ఇవ్వాలన్న విషయాన్ని అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను కూడా మారుస్తామని, సమర్థులైన నాయకుల కోసం చూస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యవర్గం నియామకంలో అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఏం మాట్లాడారన్నది పరిశీలించాల్సి ఉందని, క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బీఆర్‌ఎస్‌తో పాటు ఇతర పార్టీల నుంచి త్వరలోనే చేరికలుంటాయని, ఎమ్మెల్యేలు కూడా చేరతారని మహేశ్‌గౌడ్ వెల్లడించారు. ఈనెల 14వ తేదీన ఢిల్లీకి వెళ్తున్నామని, 15వ తేదీన ఏఐసీసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొంటామన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలిస్తే జరిగేది అదే..
## : జోస్యం చెప్పిన అరవింద్ కేజ్రీవాల్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ ఎన్నికల్లో ప్రధానంగా బీజేపీ, ఆప్ మధ్య పోటీ నడుస్తోంది. ఒక పార్టీపై మరో పార్టీ వారు పెద్ద ఎత్తున విమర్శలు చేసుకుంటున్నారు. తాజాగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాషాయ పార్టీపై విరుచుకుపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటును బీజేపీ అధికారంలోకి వస్తే ఢిల్లీలోని మురికి వాడలన్నింటినీ కూల్చివేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. షాకుర్ బస్తీ ప్రాంతంలో జరిగిన విలేకరుల సమావేశంలో అరవింద్ కేజ్రీవాల్ ఈ కామెంట్లు చేశారు. మురికి వాడల వాసల సంక్షేమం కంటే బీజేపీకి భూ సేకరణపైనే ప్రేమ ఎక్కువని విమర్శించారు. గత ఐదేళ్లలో మరికి వాడల ప్రజల వద్దకు బీజేపీ వెళ్లలేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు వారి చుట్టూనే తిరుగుతూ.. ఓట్ల కోసం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బీజేపీ పూర్తి ధనవంతుల పార్టీ అని.. అలాంటి నేతలు మరికి వాడల్లోని ప్రజల గురించి ఎందుకు పట్టించుకుంటారంటూ కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఇటీవలే కేంద్రమంత్రి అమిత్ షా మురికి వాడల్లోని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారని.. ఆ సమయంలో తనను ఉద్దేశిస్తూ ఆయన ఉపయోగించిన పదజాలం చాలా అసభ్యకరంగా ఉందని తెలిపారు. ఆయనతో తనకు ఎలాంటి శత్రుత్వం లేదని.. కేవలం ప్రజల కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో ఆప్ సీనియర్ నాయకుడు, 2013, 2015, 2020లో షాకుర్ బస్తీ నుంచి పోటీ చేసి గెలిచిన సత్యేంజర్ జైన్ పాల్గొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5వ తేదీన జరగనున్నాయి. మూడ్రోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 8వ తేదీ రోజున ఫలితాలు వెల్లడించబోతున్నారు. 2020 ఎన్నికల్లో 70 స్థానాలకు గాను 62 సీట్లు గెలుచుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తోంది. చూడాలి మరి ఎం జరగనుంది అనేది.

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్



హైదరాబాద్ : డెక్కన్ కిచెన్ హోటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హోటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హోటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హోటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. నిన్న నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో... ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

# పీ4 విధానంపై ఈ సంక్రాంతికి తొలి అడుగు పడాలి: సీఎం చంద్రబాబు ప్రకటన

మొదటి పేజి తరువాయి



రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి పిలుపునిచ్చారు. పీ4 అమలుకు ఈ సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై సీఎం చంద్రబాబు నేడు ప్రకటన చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సూచనలు, సలహాలు, అనుభవాలు స్వీకరిస్తామని తెలిపారు.

ప్రతి ఒక్కరి సంకల్పంతో జీరో పావర్టీ- పీ4 విధానం

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే %ూ%4 విధానం (పబ్లిక్ -ప్రైవేటు-పీపుల్-పార్టనర్ షిప్). ఉమ్మడి రాష్ట్రంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన %ూ%3 (పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను.పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని కోసం ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకువచ్చి 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలు స్వీకరిస్తాం. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీ లక్ష్యాన్ని చేరుకుందాం. తెలుగు జాతిని నెంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై కలిసి రావాలని ప్రజలను వినమ్రంగా కోరుతున్నాను. పేదల జీవితాలు మార్చే కార్యక్రమంలో నేను సైతం అని ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా సంక్రాంతి రోజున సంకల్పం తీసుకోవాలని కోరుతున్నాను. తద్వారా ఆరోగ్య, ఆనంద, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దాం... అంటూ చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు...
## తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం

మొదటి పేజి తరువాయి

ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై చర్చించినట్లు సమాచారం. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేసి, 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వివరించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వలస వచ్చిన వారికి కూడా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కూటమి సర్కార్ కి రిటైర్మెంట్ గండం ?

మొదటి పేజి తరువాయి




ఈ అప్పు ఎంత అంటే వైసీపీ నేతలు అయితే లక్ష కోట్లు అంటున్నారు. కానీ కనీసంగా డెబ్బై వేల పై దాటి ఉంటుందని సర్కార్ వైపు నుంచి వినిపిస్తున్న మాట. ఇదిలా ఉంటే అప్పులు బడ్జెట్ లో పలు రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించాలనుకున్నా వీలు కాని పరిస్థితి. అలాగే కేటాయించినా నిధులు విడుదల చేసేందుకు ఆస్కారం లేకపోవడం అభివృద్ధి మౌలిక సదుపాయాలకు సైతం నిధులు వెచ్చించలేని పరిస్థితి ఉంది. ఇక గత ప్రభుత్వం తెచ్చిన అప్పుల మీద వడ్డీలు ప్రతీ నెలా చివరి శుక్రవారం నేరుగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెల్లించాలని డిమాండ్లుగా వస్తున్నాయి. ఇలా చాలా ఆర్థిక ఇబ్బందులతో ఏపీ ప్రభుత్వం ఉంది. అంతే కాదు సంక్షేమ పథకాలను సైతం కొత్తవాటిని ప్రకటించలేని దుస్థితి ఉంది. ఇలాంటి నేపథ్యంలో సంపద సృష్టి అన్నది ఒక్క రోజులో అయ్యేది కాదు అది మెల్లగా జరిగే ప్రక్రియ. మరి అంతవరకూ ఏమిటి అంటే ఇలాగే సాగాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో మరో గండం ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని పొంచి ఉందని అంటున్నారు. ఏంటంటే ఏకంగా ఈ ఏడాది నలభై నుంచి యాభై వేల పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు అని.కొద్ది నెలలలో వీరిలో అత్యధికులు రిటైర్ అయిపోతారు అని అంటున్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు ఆరు లక్షల దాకా ఉంటే అందులో ఈ సంఖ్య 12 శాతం అన్న మాట. ఈ అర లక్ష ఉద్యోగులలో ఒక్క పంచాయతీ రాజ్ శాఖలోనే నలభై వేల మంది దాకా ఉద్యోగులు రిటైర్ అవుతారు అని ప్రచారం అయితే సాగుతోంది. వీరంతా జగన్ ప్రభుత్వం అప్పట్లో అంటే 2022లో 60 ఏళ్ళ పదవీ విరమణ వయసుని ఏకంగా 62కి పెంచిన తరువాత ఈ రోజు దాకా కొనసాగుతున్న వారే అని అంటున్నారు.జగన్ ప్రభుత్వం కరోనా సంక్షోభం ఎదుర్కొంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వేళ అప్పట్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తారు అని వార్తలు వచ్చాయి. అయితే వారు కోరుకున్నారో లేదో తెలియదు కానీ నాతి ప్రభుత్వం మరో రెండేళ్ల పాటు పదవీ విరమణ వయసుని పొడిగిస్తున్నట్లుగా ప్రకటించింది. ఆ విధంగా రిటైర్మెంట్ గండం నుంచి తప్పించుకుంది. ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగులు ఒకేసారి వేలల్లో రిటైర్ అయిత వారికి వచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కూడా కలిపి కూడితే వందల కోట్ల రూపాయలు ఒకేసారి వారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ బాధ నుంచి తప్పించుకోవడానికి ఒకసారి 58 నుంచి 60గా పదవీ విరమణ వయసు పెంచారు. మరోసారి అది కాస్తా 62కి చేశారు. అయితే ఇపుడు ఏమి చేస్తారు అన్నదే చర్చగా ఉంది. మరో ఏడాది పొడిగిస్తారా లేక రిటైర్ అయిన వారికి బెనిఫిట్స్ కోసం వందల వేల కోట్లు అప్పు చేసి అయినా చెల్లిస్తారా అన్నది చర్చగా సాగుతోంది. చూడాలి మరి ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో ఏమి జరుగుతుందో.

## తెలంగాణలో బీర్ల ధరల పెంపు, కొత్త బ్రాండ్లు..
## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి



**తెలంగాణలో బీర్ల ధరలు పెంపు**

తెలంగాణలో కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపేస్తున్నట్టు యునైటెడ్ బ్రూవరీస్ చేసిన ప్రకటనతో తెలంగాణ సర్కారులో కదలిక మొదలైంది. ఈ మేరకు శనివారం (జనవరి11న) రోజున సీఎం రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు సంబంధింత అధికారులతో మద్యం ధరల పెంపుపై సమీక్షించారు. రాష్ట్రంలో మద్యం సరఫరా చేసేందుకు ముందుకొచ్చే కంపెనీలను ఎంపిక చేసేందుకు పారదర్శక విధానం పాటించాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులను తీసుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, కనీసం నెల రోజుల నిర్ణీత గడువు ఇవ్వాలన్నారు. కొత్త కంపెనీలను అనుమతించే విషయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. ఇప్పటికే తెలంగాణ బివరేజెస్ కార్పొరేషన్ కు సరఫరా చేస్తున్న కంపెనీలు కొత్త బ్రాండ్లు సరఫరా చేసేందుకు సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయా కంపెనీలు తమ బ్రాండ్ల పేర్లతో దరఖాస్తు చేసుకోవాలని, కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యం పరిశీలించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరగాలని చెప్పారు. ఇటీవల యునైటెడ్ బేవరేజస్ కంపెనీ బీర్ల రేట్లను 33.1 శాతం పెంచాలని ఒత్తిడి చేసిన విషయాన్ని అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని, పొరుగున ఉన్న ఏపీ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న బీర్ల ధరలను పరిశీలించాలని రేవంత్ రెడ్డి సూచించారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ (ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ) నివేదిక ఆధారంగా ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఏడాదిగా ఎక్సైజ్ శాఖ ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తుండగా.. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను క్రమంగా క్లియర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి.. ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతారా లేదా అన్నది త్వరలోనే తెలియనుంది. ధరల నిర్ణయ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. దాదాపుగా.. బీర్ల ధరలు పెరిగే అవకాశమే కనిపిస్తుండగా.. తక్కువ మోతాదులోనే పెంచే అవకాశాలు ఉన్నాయి. దీంతో.. పాటు త్వరలోనే తెలంగాణలో కొత్త బ్రాండ్లు కూడా కనిపించే అవకాశం ఉంది.

# 'నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా..' - ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోనామార్గ్‌లో ప్రధాని మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. టర్నెల్ ప్రారంభోత్సవం తర్వాత, సోనామార్గ్ ఏడాది పొడవునా పర్యాటకం కోసం తెరిచి ఉంటుంది. ఇది ప్రపంచ స్థాయి స్కీ రిసార్ట్‌గా అభివృద్ధి చెందుతుందని వ్రాశారు. దీంతో, శీతాకాలంలో వలసలు నిలిచిపోనున్నట్లు పేర్కొన్నారు సోన్‌మార్గ్‌లోని జెడ్-మోర్ టన్నెల్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి ఒమర్ అబ్దు.. రాజకీయ విభేదాలు మరిచి ప్రధాని రాకకు సన్నాహాలు ఎలా జరుగుతున్నాయనే అంశాన్ని పరిశీలించారు. ప్రధాని పర్యవేక్షణలో కాశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఒమర్ అబ్దుల్లా తన సోన్‌మార్గ్‌లోని కొన్ని క్షణాలను ట్విట్టర్ %శ% ద్వారా పోస్ట్ చేసి, 'ప్రధానమంత్రి రాక కోసం సోన్‌మార్గ్ ఎంత సిద్ధం అయ్యిందో చూడటానికి నేను అక్కడికి వెళ్లాను. జెడ్‌మోర్ సొరంగం ప్రారంభోత్సవంతో సోన్‌మార్గ్‌లో ఏడాది పొడవునా పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దీంతో స్థానికులు ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్లాల్సిన అవసరం ఉండదు. అలాగే, ఈసారి కార్గిల్, లేహ్ వెళ్లే ప్రయాణ దూరం తగ్గుతుంది.' అంటూ పేర్కొన్నారు. కశ్మీర్ ముఖ్యమంత్రి పోస్టుపై స్వయంగా ప్రధానమంత్రి ముగ్ధులయ్యారు. సోషల్ మీడియా ఎక్స్‌లో ఒమర్ అబ్దుల్లా పోస్ట్‌పై స్పందిస్తూ, ప్రధాని మోదీ ఇలా వ్రాశారు, 'నేను సోన్‌మార్గ్‌కు వెళ్లడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.మీరు ఈ సొరంగం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ, పర్యాటక రంగానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.' ఇది మాత్రమే కాదు, ఒమర్ అబ్దుల్లా పంచుకున్న వైమానిక ఛాయా చిత్రాలు, వీడియోలను సైతం ప్రధాని ప్రశంసించారు. జెడ్‌మోర్ సొరంగం ప్రారంభోత్సవానికి సోమవారం(జనవరి 13) ప్రధాని మోదీ కాశ్మీర్‌లో పర్యటించబోతున్నారు. మూడు నెలల క్రితమే ఈ టన్నెల్‌ను నిర్మించారు. చివరగా, ఇది ఓపెనింగ్ అవుతుంది. మరోవైపు కశ్మీర్‌లో మరో టన్నెల్ ప్రాజెక్ట్ జోజిలా టన్నెల్ వచ్చే ఏడాదిలోగా పూర్తి కానుంది. జనవరి 13న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ Z-Morh సొరంగమార్గాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో గండేర్‌బల్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సొరంగం దగ్గర బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు చేశామని, ప్రధానమంత్రి భద్రతా బృందం తన నిఘాలో తీసుకుంది. శ్రీనగర్‌తో పాటు లోయలోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సొరంగం సైట్ ఇప్పుడు సాధారణ ప్రజలకు మూసివేశారు. పోలీసులు, పారామిలిటరీ బలగాలు, సైన్యం పెట్రోలింగ్ ప్రారంభించాయి. Z-Morh టన్నెల్ ప్రారంభోత్సవం జమ్మూ %-% కాశ్మీర్ అభివృద్ధికి ఒక పెద్ద అడుగుగా పరిగణిస్తున్నారు. ఇది సోనామార్గ్‌లో పర్యాటకాన్ని పెంచడమే కాకుండా స్థానిక ఉపాధి, మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తుంది. జనవరి 13న ప్రధాని నరేంద్ర మోదీ ఈ సొరంగమార్గాన్ని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారని గతంలో చెప్పారు. అయితే తరువాత అధికారులు స్వయంగా శ్రీనగర్‌కు వచ్చి ప్రారంభిస్తారని ప్రకటించారు ప్రధాని పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ జనవరి 12న లోయకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా పలు ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఈ సొరంగం జమ్మూ కాశ్మీర్ పర్యాటక రంగానికి ఒక వరంగా మారుతుందని భావిస్తున్నారు. శీతాకాలంలో లోయ మంచుతో కప్పబడి ఉంటే, సోనామార్గ్ చేరుకోవడం అసాధ్యం. ఈ సొరంగం ఏడాది పొడవునా సోనామార్గ్‌ను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, శీతాకాలంలో కూడా ఈ ప్రదేశం సహజ సౌందర్యాన్ని ఆస్వాదించడానికి పర్యాటకులకు అవకాశం కల్పిస్తుంది. సొరంగం స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి అవకాశాలను కూడా తెరుస్తుంది. ఇది కాకుండా, కాశ్మీర్ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడంలో ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ సొరంగం భారత సైన్యం, ఇతర రక్షణ దళాలకు ముఖ్యమైన లింక్ అవుతుంది. దీని ద్వారా దేశ ఉత్తర సరిహద్దుకు సైనిక పరికరాలు, సైనికుల ప్రవేశం సులభతరం కానుంది. ప్రతికూల వాతావరణంలో కూడా సైన్యానికి ఈ సొరంగం సురక్షితమైన మార్గం. అధికారుల ప్రకారం, ఈ సొరంగం ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సైన్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి..!!

## శంకర్ పల్లీ , నవాబ్ పెట్ , చేవెళ్ళ , షాబాద్, మొయినాబాద్ మండలాలకు సంబంధించిన సీఎం సహాయక నిధి చెక్కులు లబ్ది దరులకి పంపిణీ...

## రోగుల్లో భరోసా నింపుతున్న సీఎం సహాయనిధి..!!

## చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీం భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని,వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా ఆది వారం వీరికి సంబందించిన అన్ని మండలాల కు సంబంధించిన 7,02,500/-రు,సీఎం సహాయక నిధి చెక్కులను వారి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యంకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ,మండల అధ్యక్షులు మాణయ్య , టీ పి సి సి కార్యదర్శి రామ్ రెడ్డి , జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి , షాబాద్ సర్పంచ్ రవీందర్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, చేన్నయ్య , సుభాష్ , మల్లేష్ , బందయ్య మండలాల సీనియర్ నాయకులు ,నందు , బిక్షపతి , బాద్రప్ప , వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ , ఉపేందర్ రెడ్డి , లు, యూత్ కాంగ్రెస్ నాయకులు , సుభాస్ , బుచ్చాన్న , తొల్కట్ట , సత్యనారాయణ శ్రీనివాస్ , మినహుద్దీన్ , అశ్రత్ , నర్సింలు , చైర్మన్లు , ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , అజీజ్ నగర్ కృష్ణ , చంటి , చిలుకూరు రాజు , కుమార్ , మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు......

# చిలుకూరు గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : మొయినాబాద్ (జనం రిపోర్టర్ ):మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామ సమీపంలో నిర్వహించిన మల్లన్న జాతర ఉత్సవాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేసిన చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్యఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందుడి జయంతి వేడుకలు





అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అమరచింత శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి కార్యక్రమాన్ని ఎబివిపి ఆదివారం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి కార్యకర్తలు విద్యార్థులు యువకులతో కలిసి అమరచింత పుర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక ఛత్రపతి శివాజీ చౌరస్తా నందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. జాతీయ యువజన దినోత్సవం పుర ష్కరించుకుంటూ జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ నందు వివిధ పాఠశాల , జెడ్పిహెచ్ఎస్, విజేత విద్యార్థులకు కబడ్డీ , ఖో ఖో క్రీడలు నిర్వహించారు.ఈకార్యక్రమం లో భాగా స్వాములు అయిన మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి మంగమ్మ నాగభూషణం గౌడ్ అమరచింత మండల ఎస్సై సురేష్, భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షురాలు మంగ లావణ్య ఆంజనేయులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ స్వామివివేకానందుడి అడుగుజాడలలో యువత నడుచుకోవాలని,వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని , ప్రతి మనిషి జీవితంలో విజయం సాధించేవరకు విశ్రమించకుండా పోరాడాలని , యువత దేశ హితం కోసం చేసే కార్య సిద్ధి లో ముందుండాలని, దేశం కోసం పాటుపడాలని, ఈ దేశం కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణ త్యాగాలు



చేశారు. మనం ఈ దేశాన్ని బహిర్గత , అంతర్గత శత్రువుల భారీ నుండి , మతోన్మాద ఉగ్రవాద దాడుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి అని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఎబివిపి పట్టణ అధ్యక్షులు మహంకాళి రాజేష్ మాట్లాడుతూ యువత ఇక నైన మేలుకో యువత దేశం కోసం , ధర్మం కోసం చేసే పోరాటం లో ప్రతి ఒక్కరూ ప్రాణాలను సైతం లెక్క చేయని పోరాటాన్ని యువత మీ శరీరం లో అనువు అనువు నింపుకోవాలని కోరుతూ, మిత్రులారా! అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ విద్యారంగ సమస్యలతో పాటు , దేశ హితం కోసం, జాతి పునర్నిర్మాణం కోసం పని చేసే , జాతి కోసం పని చేసిన మహనీయులను స్మరించుకునే జాతీయత భావాలతో కూడిన గొప్ప సంస్థ అని , అందుకే ఆ నాటి వివేకానందుడి మాట నేటి ఎబివిపి బాట అదే యువత, జాతీయ వాదుల బాట కావాలని కోరుతూ మరొక్క సారి జాతీయ పునర్నిర్మాణం అంతిమ లక్ష్యం గా ఎబివిపి పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అఖిల్, వి.సాయి, సందీప్, కె. రాజేష్ , భరత్, రవి వర్మ, తది తరులు పాల్గొన్నారూ.

## రామగుండం మైనారిటీ

# గురుకుల ప్రిన్సిపాల్ గుల్బం శ్రీధర్ కి గౌరవ డాక్టరేట్....




రామగుండం: (జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 12. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ (అమెరికా ) ఈనెల 10న మద్రాసు రాజా అన్నమలై మండ్రం, చెన్నై.లో జరిగిన డాక్టర్ రేటు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో విద్యా వ్యవస్థలో చేస్తున్న సేవలకు గాను రామగుండం మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్ గులభం శ్రీధర్ కి గౌరవ డాక్టరేట్ ని ప్రధానం చేయడం జరిగింది. గత 25 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా విద్యావ్యవస్థలో తనదైన ముద్ర వేసిన శ్రీధర్ అనేకమంది విద్యార్థులని తీర్చిదిద్దారని,ఆయన విద్యార్థులు అనేకమంది ఉన్నత స్థాయిలో పోలీసు, ఇంజనీరింగ్, వైద్య, ఉపాధ్యాయ రాజకీయ పలు రంగాలలో ఉద్యోగాలు ఉపాధిని సాధించినట్లు గుర్తించారు. విద్యా పట్ల అంకిత భావం కలిగిన శ్రీధర్ డాక్టరేట్ సాధించడం పట్ల,కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందము హర్షం వ్యక్తం చేశారు.

# వీరశైవ సమాజం క్యాలెండర్ ను ఆవిష్కరించిన శుభప్రద్ పటేల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):బసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతీ ఒక్కరు అలవర్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. వికారాబాద్ ఎన్నెపల్లి లో వీరశైవ సమాజం , బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆయన సొసైటీ ప్రెసిడెంట్ బస్వారాజ్ , సమాజం ప్రెసిడెంట్ విజయ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కులమత వర్గ, లింగ విభేదం లేకుండా అందరూ సమానమేనని చాటి చెప్పిన మహనీయుడు బసవేశ్వరుడు, ఆయన చూపిన బాటలోనే నడవాలని పిలుపునిచ్చారు. సర్వమానవ సమానత్వాన్ని ప్రబోధించిన విశ్వగురువుగా అందరి హృదయాల్లో బసవేశ్వరుడు చిరస్థాయిగా నిలిచిపోతారని శుభప్రద్ పటేల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు ఆత్మలింగం ,సంపూర్ణఆనంద్ , వీరేశం , వీరన్న , బిచాప్ప , విద్యాసాగర్ , వీరకాంతం , శివకుమార్ , భద్రప్ప , రవిశంకర్ , సంతోష్ , సి .విజయ్ పాల్గొన్నారు.

# పీజేఆర్ కార్మికుల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడు: నీలం మధు ముదిరాజ్..

## ఆయన కార్మికుల కోసం తీసుకొచ్చిన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివి..

## కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు విశేష కృషి..

## ఘనంగా స్వర్గీయ పీ జనార్దన్ రెడ్డి గారి జయంతి..

## ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం..



జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్ ):కార్మిక సంఘ నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి పీజేఆర్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పీజేఆర్ జయంతి సందర్భంగా చిట్కుల్ లోని జీటీఎన్ టెక్స్టైల్స్ ఆవరణలోనీ ఆయన విగ్రహానికి



పరిశ్రమ కార్మికులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యునిగా సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అంతే కాకుండా కార్మికుల తరపున పోరాడే వ్యక్తిగా కార్మికుల గుండెల్లో నిలిచిపోయారన్నారు, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ ప్రజాప్రతినిధిగా ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని, ఎంతోమంది వస్తుంటారు కానీ గుర్తుండేవారు కొంతమందే అని అలాంటి వ్యక్తుల్లో పీజేఆర్ ఒకరిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జీటీఎన్ పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పీజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# గోసాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ప్రత్తిపాడు,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ముప్రత్తిపాడు మండలం టీ. రాయవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గో సాలను ఎమ్మెల్యే సత్యప్రభ రాజా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 1,80,000 రూపాయల ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ గోసాల ను ప్రారంభించిన ఎమ్మెల్యే గోసాల వద్ద ఉన్న పశువులకు పశుగ్రాసం తినిపించారు. ఎమ్మెల్యే సత్య ప్రభరాజా. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. పశుపోషణ, పశువులు, పాడి పరిశ్రమ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో నియోజవర్గ వ్యాప్తంగా వందలాది మినీ గో సాలలు నిర్మాణమునకు అవసరమైన చర్యలు



చేపడుతున్నాము అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతిని సంతోషంగా జరుపుకోవాలి

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దద్దాల



(కనిగిరి (జనం రిపోర్టర్ ):కనిగిరి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గం ప్రజలందరికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని,పాడి పంటలు అభివృద్ధిచెందాలని,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాక్షించారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగలను కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి అందరు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు

# స్వామి వివేకానంద గొప్ప తత్వ వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి..

## యువతకు స్వామి వివేకానంద చూపిన మార్గం అనుసరణీయం : నీలం మధు ముదిరాజ్..ఘనంగా స్వామి వివేకానంద జయంతి..

## ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం మధు..





జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్ ):నేటి యువత స్వామి వివేకానందను చూసి నేర్చుకోవాల్సింది, అనుసరించాల్సింది ఎంతో ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిట్కుల్ లోని (జడ్పీహెచ్ఎస్ స్కూల్)వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలు గుర్తింపు పొందిన తత్వ వేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారని ఆయన తెలిపారు, దేశ భవిష్యత్తు యువతతోనే ఉందని ఆయన చెప్పిన మాటలు అక్షరాల సత్యం అని ఆయన తెలిపారు. అన్ని భాషల్లో అనర్గళంగా మాట్లాడి సందేశం ఇచ్చే ప్రముఖ వ్యక్తిగా నిలిచారన్నారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తగా కూడా అనేక సందర్భాల్లో ఆయన కలంతో హిందూత్వాన్ని చాటి చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

# రోడ్లు పునర్నిర్మాణ శంకుస్థాపన

## ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా శిలాఫలకాలను ఆవిష్కరించారు



ప్రతిపాడు,(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా ప్రతిపాడు మండలం లో గోకవరం, ఉత్తరకంచి, టీ రాయవరం గ్రామాల్లో రోడ్లు పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆయా గ్రామాలలో స్థానిక ఎన్డీఏ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఆయా గ్రామాల రోడ్ల పునః నిర్మాణ శిలాఫలకాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లను గాలికి వదిలేసింది అన్నారు గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడా రోడ్డుపై తట్టెడు మట్టిని పోసిన పాపానికి పోలేదు అన్నారు.గత ఐదేళ్ల కాలంలో



నియోజకవర్గంలో ప్రతి రోడ్డు అద్వాన స్థితికి చేరుకున్నాయి అన్నారు.ఎక్కడ చూసినా, ఏ రోడ్డు చూసినా గోతులు గుంటలతో నిండిపోయాయి అన్నారు.రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు వేస్తూ నియోజవర్గం ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నాం అన్నారు.గత ఐదేళ్లు రోడ్లపై ప్రయాణం చేయడానికి ప్రతి ఒక్కరూ భయపడేవారు.బాధపడేవారు అన్నారు.రోడ్డు మీద ప్రయాణించే సమయంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు పోతుందా అని రాష్ట్రమంతా ఎదురు చేశారు అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడటం. దూర దృష్టి గల నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం. నిబద్ధతగల పవన్ కళ్యాణ్ తోడు ఉండటం రాష్ట్రమంతా అభివృద్ధి పథంలో వెళ్లడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో కూడా రోడ్లన్నీ సుందరంగా తీర్చిదిద్దుతాం. ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు.అది ఊరికి బీటీ రోడ్లను నిర్మిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్య పాల్గొన్నారూ.

# మాజీ మంత్రివర్యులు మాతంగి నరసయ్య స్మారకార్థం గా ముగ్గుల పోటీలు నిర్వహించిన-మాతంగి సునీత...



రామగుండం:(జనం రిపోర్టర్ ):పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం 46వ. డివిజన్లోని మాతంగి కుటీర పరిశ్రమ మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా, మాతంగి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులతో మైదానాన్ని ముస్తాబించారు. ఈ సందర్భంగా మాతంగి సునీత మాట్లాడుతూ... ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి అభినందనలు తెలియచేసారు.మన పుట్టిన ఊరును మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం అనేది చాలా ముఖ్యంగా మన సాంప్రదాయాలు కాపాడాలి, మన పిల్లలకు నేటి తరానికి మన పండుగలువాటి గొప్పతనాన్ని గుర్తుచేస్తూ, పాల్గొన్న ప్రతి మహిళలకు ఔత్సాహిక బహుమతులు మొదటి బహుమతి గా సరోజన, ద్వితీయ బహుమతి అనూష , తృతీయ బహుమతి నల్లాల జ్యోతి, అనంతరం ముఖ్య అతిథులు మాతంగి సునీత ను ఘనంగా సన్మానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాతంగి రేణుక ,దుబ్బా కోటేష్ ,రగుపతి , నెరేల రాజు ,రాజేశం, రాస మల్ల రవితేజ, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉమ్మడి మండలాల్లో ఘనంగా వివేకానంద 163 వ జయంతి వేడుకలు






అమరచింత/ ఆత్మకూరు (జనం రిపోర్టర్ ):స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరచింతలో ఏబీవీపీ నాయకులు ఆత్మకూరు మండలం పిన్నంచెర్ల గ్రామంలో బిజెపి బిజెవైఎం నాయకులు వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద స్వామి ఆశయాలు కొనసాగిస్తామని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం ఏబీవీపీ నాయకులు మహంకాళి రాజేష్, అఖిల్, సాయి, సందీప్, రాజేష్, భరత్, రవి వర్మ, అశోక్, నంద, మల్లేష్ గౌడ్, నీలారెడ్డి, శివశంకర్, రామ్ రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

## ప్రజలకు భోగీ, సంక్రాంతి శుభకాంక్షలు... మంత్రి అనగాని



రేపల్లె (జనం రిపోర్టర్ ):ప్రజలంతా సుఖ సంతోషాలతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలనే లక్ష్యంతో వివిధ వర్గాల ప్రజలకు లబ్ది చేకూర్చేలా సీఎం చంద్రబాబు నాయుడు ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా బకాయి నిధులు విడుదల చేశారని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రజలకు భోగీ, సంక్రాంతి శు భాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యరాశులు ఇంటికి తరలివచ్చే వేళ జరుపుకునే ఈ పండుగ అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతగా అభివృద్ధి చెందినా సంక్రాంతి పండుగను తమ సొంత గ్రామాలలో జరుపుకునేందుకు పుట్టిన ఊళ్లకు చేరుకోవడం పండగ విశేషం అన్నారు. ప్రతి ఒక్కరు ప్రయాణాలలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ కుటుంబల సమేతంగా బంధుమిత్రులతో కలిసి ఆనందంగా పండుగను జరపుకోవాలని మంత్రి కోరారు. గత ఐదేళ్లు వైసిపి పాలనలోసంక్రాంతి పండుగ కళ తప్పిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని మంత్రి అనగాని వెల్లడించారు. గత ఏడాది కంటే అధిక సంఖ్యలో ప్రజలు సొంతూళ్లకు చేరుకుంటున్న తీరు ఇందుకు నిదర్శనం అన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే తమ అధినేత చంద్రబాబు లక్ష్యమని, అందులో భాగంగానే పీ 4 పథకాన్ని అమలుచేయబోతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు.

## 31న విజ్ఞాన్స్ వర్సిటీలో బాల మహోత్సవ్.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని జనవరి 31 నుంచి రెండు రోజుల పాటు ఏర్పాటు చేస్తున్నామని వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ ఆదివారం తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే చిన్నారుల పండుగ "విజ్ఞాన్ బాల మహోత్సవ్2కే25" పోస్టర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ చిన్నారులకు సంబంధించిన భారీ యువజనోత్సవాలకు వేదిక కాబోతోందన్నారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించి కూడా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ వేదికగా నిలిస్తుందన్నారు.లిలి50కు పైగా ఈవెంట్ల నిర్వహణవిజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు తొలిసారిగా నిర్వహిస్తున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్ ( 5 నుంచి 7 వ తరగతి), సీనియర్స్ (8 నుంచి 10వ తరగతి ) విద్యార్థులకు మొత్తం 50కు పైగా ఈవెంట్లను నిర్వహించనున్నారు. తొలుత నిర్వహించే స్పోర్ట్స్ ఫీట్‌లో బాలురకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే నిర్వహిస్తామన్నారు. చిన్నారి బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, 100 మీటర్లు, 800 మీటర్లు, 4" 100 మీటర్ల రిలే పోటీలు ఉంటాయన్నారు. వీటితో పాటు మ్యూజిక్ ( క్లాసికల్ సింగింగ్ సోలో, సింగింగ్ ఐడల్%-%లిటిల్ చాంప్, గ్రూప్ సింగింగ్, ఇన్స్ట్రుమెంట్ సోలో), డాన్స్ ( క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్ (గ్రూప్), లిటరరీ ( ఎస్సే రైటింగ్, లెటర్ రైటింగ్, జనరల్ క్విజ్, ఎలక్యూషన్), ఫైన్ ఆర్ట్స్ ( స్పాట్ పేయింటింగ్, క్లే మోడల్లింగ్) పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, వారి సత్తాను పెంపొందించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ ఓ చక్కని వేదిక అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

## ఇరువురు కోడి పందెం రాయుళ్ల అరెస్ట్



రేపల్లె (జనం రిపోర్టర్ ):కోడి పందాలు, జూదము, అరికట్టుటలో భాగముగా బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి అదేశముల మేరకు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు సూచనల ప్రకారము%తీ% ది.12.01.2025 వ తేదీన రేపల్లె పోలీస్ స్టేషన్ సీఐ మల్లిఖార్జునరావు కి రాబడిన సమాచారము మేరకు ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది రేపల్లె మండలంలోని బేతపూడి గ్రామ శివారు లో కోడి పందేములు వేస్తున్న ఇద్దరిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు %=ం% 1000/- రుపాయలు స్వాదీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసి గౌరవ కోర్ట్ లో హాజరు పరచనున్నట్లు తెలియపరచినారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున మాట్లాడుతూ కోడిపందాలకు జూదాలకు అనుమతులు లేవని అవి ఎవరు నిర్వహించిన నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఇప్పటికే కోళ్లకు కత్తులు కట్టే వారిని మైండ్ ఓవర్ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు

## ధనుర్ మాసం సందర్భంగా 28 వ పాశురం



రేపల్లె (జనం రిపోర్టర్ ):ధనుర్మాసాన్ని పురస్కరించుకుని స్థానిక ఉప్పుడి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు ఈ సందర్భంగా భక్తులకు శ్లోకం వివరిస్తూకఱవై పిన్ శేస్టు కానమ్ శేర్న్దుణ్బోమ్ అఱివోన్ఱు మిల్లాత వాయ్ క్కులత్తు, ఉన్దన్నై ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడై యోమ్ కుఱైవోన్ఱు మిల్లాదగోవిన్దా! ఉన్దన్నోడు ఉఱవేల్ సమక్కు ఇంగోళిక్క వొళియాదు అఱియాద పిళ్ళైగాళోం అన్బినాల్, ఉన్దన్నై? శిఱు ఇఱైవా నీ తారయి పరమేలో రెంబావాయ్శ్లోకం యొక్క భావాన్ని వివరించారు ఓ కృష్ణా! మేము అవివేక శిఖామణులము, తెల్లవారగానే చద్దిత్రాగి పశువుల వెంట అడవికిపోయి, పశువులను మేపి సాయంకాలము తిరిగి చేరేవారము . వువేకమేమాత్రమును లేనివారము. అజ్ఞానులము. గొల్లపడుచులము . నీవు మా గొల్లకులంలో జన్మించటయే మాకు మహాభాగ్యము . నీతోడి సహవాసమే మాకదృష్టము. యీ బంధమెన్నటికినీ తెగనిది. త్రెంచిలేనిది. అందుకే మా గోపికాకులం ధన్యమైంది. పరిపూర్ణ కళ్యాణగుణగుణాలతో ప్రకాశించే నీవు గోవిందుడువు. మాకు లోక మర్యాద మేమాత్రము తెలియక నిన్ను చిన్నచిన్న పేర్లతో కృష్ణా! గోవిందా! అని పిలిచాము. స్వామీ! అందుకు కోపగించుకోకు! జ్ఞానులు పొందవలసిన ఆ పద వాద్యమును యీ కారణమున మాకు యివ్వననబోకుము. నీతో మెలిగిన సుఖలమనే యెంచి మాపై కృపచేయుము . అని గోపికలందరూ స్వామికి శరణాగతిని చేశారు. తమను అనుగ్రహించి వ్రతమును పూర్తిచేయగ ఆశీర్వదించుమని, తమ తప్పులను సైరించమని క్షమాయాచన చేశారు.

**అవతారిక : -**

గోపికలు కోరిన ఆభరణాదులు కేవలం లౌకికమైనవి. కాని వారి అంతరంగమందున్న కోరిక ఆముష్మిక మైనదని స్వామికి తెలియును 'నీకు మాకును వున్న సంబంధమే! మేమజ్ఞానులము. మేము నిన్నుగాని, నీవు మమ్ములనుగాని విడిచి వుండలేని బంధమే అర్హత' అని విన్నవించారీ పాశురంలో

# "నేటి యువత విద్యతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాలి"

## -ప్రముఖ పారిశ్రామికవేత్త, జెట్టి శివరాం ప్రసాద్




(జనం రిపోర్టర్ ):నేటి యువత ఉన్నత విద్య, ఉద్యోగాలతో పాటు సామాజిక స్పృహను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త ,గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జెట్టి శివరాం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం పెదకాకాని మండలం ,వెనిగండ్ల గ్రామం శివారులోని కౌండిన్యపురంలో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ ఉపకార వేతన ప్రధానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు .సభకు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్యఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈ. వి.నారాయణ అధ్యక్షత వహించారు .జెట్టి శివరాం ప్రసాద్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎంతో ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన పేద ,మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు కెరీర్ గైడెన్స్ ,పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం ద్వారా సామాజిక పురోభివృద్ధికి దోహదపడటంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఐఏఎస్ అకాడమీలు సహకారం అందించడం ఎంతో అభినందనీయం అన్నారు .ప్రతి ఒక్కరిలో మేధాశక్తి ,తెలివితేటలు ఉంటాయని వారు క్రమశిక్షణతో ,నిరంతర శ్రమతో, అంకితభావంతో కృషి చేస్తే ఏదైనా సాధించగలరన్నారు. మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత తమ అవసరాలకు వినియోగించుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు .సభలో









విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి ,పడమటి సుందర్ కుమార్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నతంగా ఏ రంగంలో ఎదగాలన్న సిన్సియారిటీ, రెగ్యులారిటీ, డెడికేషన్ చాలా ముఖ్యం అన్నారు .యువత విద్యా ఉద్యోగాలతో పాటు ఉన్నత సామాజిక విలువలను అలవర్చుకోవాలన్నారు. పరమత సహనంతో పాటు, విశ్వజనీన సోదర భావం పెంపొందించుకోవాలన్నారు. నేడు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి నిరంతరం సర్వజనుల విద్యపై పోరాటం చేస్తున్న డాక్టర్ఈవీ నారాయణను ...ఆనాటి నారాయణ గురుతో పోల్చుతూ... ఈయనను "వెంకటనారాయణ గురు"గా అభివర్ణించారు .ఆనాటి నారాయణ గురు సామాజిక సమస్యలపై పోరాటం చేస్తే.. నేడు ఈ వెంకటనారాయణ గురు అవిద్య పై అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. సభలో పాల్గొన్న మరో విశిష్ట అతిథి విశ్రాంత ఐపీఎస్ అధికారి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు ,అనవసర ఫోన్ వినియోగం కు దూరంగా ఉండాలన్నారు .విద్యార్థులు డిగ్రీలు, ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా జీవితంలో రాణించేందుకు సమాజాన్ని అర్థం చేసుకునే జ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. సభలో పాల్గొన్న కమర్షియల్ టాక్సెస్ విశ్రాంత ఉన్నత అధికారి వై సత్యనారాయణ మాట్లాడుతూ యువత అభివృద్ధి లో ఐదు" వి "లు విద్య ,వృత్తి, విత్తం (డబ్బు), వికాసం, వితరణ కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. ఉపకార వేతనంగా ఇచ్చేది కొద్ది ధనమే అయిన ... అది తులసీదళంతో సమానం అన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ ఈవీ నారాయణ ప్రసంగిస్తూ సమాజంలో పేదరికం ,ఆకలి, అజ్ఞానం తొలగిపోవాలంటే విద్య ఒక్కటే మార్గం అన్నారు. ఆ మార్గాన్ని బలోపేతం చేయడం ద్వారా అన్ని సమస్యలను పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆ లక్ష్యంతోనే కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమీ లను స్థాపించామన్నారు .కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా అతి తక్కువ



ఫీజులతో ,అత్యున్నత ప్రమాణాలతో అన్ని రకాల పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.నేటి యువత సంస్థ సేవల్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు .తొలుత వాకా రాంగోపాల్ గౌడ్ సభకు విచ్చేసిన అతిధులకు, ఆహ్వానితులకు స్వాగతం పలికారు. అనంతరం అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. సభానంతరం అతిధులు, వారి తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు . కార్యక్రమంలో వడ్డేగుంట సుబ్బారావు ,డాక్టర్ తాతా సాంబశివరావు, కారంకి లక్ష్మీనారాయణ ,పామర్తి సాంబశివరావు ,బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, చిలకా చంద్రమౌళి ,డాక్టర్ టి సేవ కుమార్ ,బెల్లంకొండ సదాశివ గౌడ , డాక్టర్ ఎన్ కృష్ణ,ఇతర ట్రస్ట్ అండ్ ఐఏఎస్ అకాడమీ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు ,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొన్నూరులో మెగా రక్తదాన శిబిరం.








పొన్నూరు (జనం రిపోర్టర్ ): గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోనీ ఎన్జీరంగా విగ్రహం దగ్గర ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రక్తదాన శిబిరం నిర్వహించారు. తల సేమియా తో బాధపడుతున్న చిన్నారులకు అత్యవసర సమయంలో రక్తం దొరక్క ఇబ్బంది పడుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ అన్నారు. ఈ శిబిరాన్ని సంస్థ సభ్యులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లైన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళా క్లబ్ అధ్యక్షుడు అనసూయ దేవి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్న వారికి తల సేమియా తో బాధపడుతున్న ఎందరో చిన్నారులకు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేస్తున్న కార్యక్రమాల వలన ఎందరో ప్రాణాలు నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి సంస్థ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ మేము తలపెట్టిన ప్రతి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి రక్తదాతలకు , అన్నదాతలకు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినటువంటి ప్రతి రక్తదాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ,ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయకుమార్, కార్యవర్గ సభ్యులు కొసన శ్రీనివాస్, బత్తిన మణికంఠ భాస్కర్, తుమ్మల ప్రవళిక, ఆచారి అన్న ,లైన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళా సెక్రెటరీ శేషకుమారి, ట్రెజరరీ శబలాదేవి, జోన్ చైర్మన్ రంగవల్లి, ఆర్డిఈ కృష్ణకుమారి, జాయింట్ సెక్రటరీ నాగ మంజరి, పద్మజ శోభ కలుషా ,విజయలక్ష్మి లక్ష్మీ కుమారి ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు వివేకానంద స్వామి సేవా సమితి సభ్యులు చేయూత



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మడలం యర్రవరం గ్రామంలో ఎస్ సి కోలని యందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంన షేక్ నబీ, షేక్ నాగూర్ మీరా లకు చెందిన తాటాకు ఇళ్లు దగ్ధమైంనాయి. నిలువ నీడ తో పాటు,కట్టు బట్టలుకుడా అగ్నికి అహుతి అవడంతో వీరు పూర్తి నిరాశ్రయులయ్యారు. వీరు స్థానికంగా దేవుని బొమ్మలు స్టిక్కర్లు అమ్ముకొని పొట్ట నింపుకుని ఈ రెండు కుటుంబాల బాధను గుర్తించిన వివేకానంద స్వామి సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం కూరగాయలు అంద చేయగా, గ్రామానికి చెందిన అడప సుబ్రహ్మణ్యం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంక్రాంతి సమయంలో ఈ కుటుంబానికి ఇటువంటి నష్టం జరగటం చాలా దురదృష్టకమని సేవా సమితి అధ్యక్షులుమైరాల నాగేశ్వరరావు, అడపా సుబ్రహ్మణ్యం సానుభూతి తెలిపారు. మీ కుటుంబాన్ని అధికంగా ఆదుకోవాలని అంటూ వారి ఫోన్ నెంబర్లు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో గోసా నూకరాజు, బిరుసు వీరబాబు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ,5 లక్షల ఎల్ఓసి అందజేసిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత (నర్వ) (జనం రిపోర్టర్ ): నర్వ మండలం కుమార్ లింగంపల్లి గ్రామానికీ చెందిన దాసరి కొండన్న కుమారుడు దాసరి వినోద్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 500000(ఐదు లక్షల) రూపాయల ఎల్ వో సి ని బాధిత కుటుంబ సభ్యులకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం పాడిన పడిన కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అనేది ఒక వరంలా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం నుంచి వందల కోట్ల రూపాయలు చేసినప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎప్పటికప్పుడు ఎల్వోసీలు చెక్కులు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నర్వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, మక్తల్ పట్టణ అధ్యక్షులు రవి కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రిష్ణా రెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి,బీసం రవి, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణికులతో సందడి గా మారిన గుంటూరు ఎన్టీఆర్ బస్ స్టేషన్.



గుంటూరు(జనం రిపోర్టర్ ):సంక్రాంతి పండుగ సందర్భంగా వరుసగా సెలవలు రావడం తో ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళుతున్న నేపథ్యంలో గుంటూరు బస్ స్టాండ్ గత రెండు రోజుల నుండి ప్రయాణికుల రాకపోకలతో సందడి గా నెలకొంది.ఇదే అదునుగా భావించి ఆటో చార్జీ లు కూడా ఆటో వాళ్ళు భారీ గా వసులూ చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుండి ప్రయాణికులు వస్తున్న క్రమంలో ఆటోనగర్ నుండి మార్కెట్ సెంటర్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. ప్రయాణికులు అధికంగా వస్తుండటంతో వచ్చిన ప్రతి బస్సు ప్రయాణికులతో నిండి ఉండటంతో కొంతమంది ప్రయాణికులు అక్కడే వేచి ఉండవలసి వస్తుంది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అదనపు బస్సులను కేటాయించాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప ను సన్మానించిన నూతన కమిటీ సభ్యులు



గుడిబండ (జనం రిపోర్టర్ ):మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ఫలారం స్వగ్రాంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పూలమాలశాలతో సత్కరించారు నూతనంగా ఇటీవలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ మండల కమిటీలను చేపట్టింది.ఇందులో భాగంగానే సిద్ధగిరి గ్రామానికి చెందిన ఆనంద రంగారెడ్డిని సత్యసాయి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధిగా, చందకచర్ల గ్రామానికి చెందిన రామిరెడ్డిని మండల కన్వీనర్ గా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి మరియు మండల కన్వీనర్ రామిరెడ్డి వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మాకు ఈ పదవులు



కట్టబెట్టిన వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి,మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్పకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలురెడ్డి, నితిన్ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అభాగ్యురాలికి అండగా, " శ్రీ సీతారామ సేవా సమితి"......

## బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సరుకుల పంపిణీ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 12. కట్టుకున్న భర్తను కోల్పోయి, ముగ్గురు చంటి పిల్లలతో పుట్టెడు కష్టాల్లో ఉన్న ఓ అభాగ్యురాలికి శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. బియ్యం, నిత్యవసర సరుకులు అందించి తామున్నామని భరోసా కల్పించింది. రామగుండం మజీద్ కార్నర్ కు చెందిన పల్లపు సునీత భర్త అకాల మృతితో కష్టాల పాలైంది. ముగ్గురు చంటి పిల్లలు, అచేతన స్థితిలో ఉన్న అత్తను పోషించుకోవడం కోసం పలు ఇళ్లల్లో పాచి పని చేస్తూ ఇంటిని నెట్టుకొస్తుంది. కొద్దిరోజులుగా ఆర్థిక ఇబ్బందులకు తోడు ఆకలితో అలమటిస్తున్నారన్న విషయం తెలుసుకున్న రామగుండం ఎన్టిపిసి కి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించి మానవతా దృక్పథంతో ఆదివారం నాడు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో నిరుపేద మహిళ సునీతకు బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ చేయూతకు సహకరించిన తమ సంస్థ సభ్యులకు అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ కృతజ్ఞతలు తెలిపారు. కష్టాల్లో ఉన్న సునీతను ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళిక సమీక్ష సమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 12.కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ప్రకారంగా ఈ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు మొదలగు పథకాల అమలు, ప్రణాళిక సమీక్ష - సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు మంజూరు మొదలు ప్రజా ఆకర్షణీయమైన పథకాలు పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాలలో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఫలాలు పొందే విధంగా ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలతో పెద్దపల్లి జిల్లాలో ఈ సంక్షేమ పథకాలు అమలు చేపట్టబోతున్నాం అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ , ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాలరావు ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఫలాలు అందకుండా పాలకుల కుట్ర.....

## దశా దిశను చూపిన మహనీయుడు అంబేద్కర్.....

## గొప్ప కార్యక్రమం,పూలే అంబేద్కర్ జ్ఞానమాల......



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 12. భారతదేశ దశ దిశను మార్చిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ పలాలు అందకుండా పాలకులు కుట్ర చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డు సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మినిమం వేజ్ బోర్డ్ సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి, బి జనక్ ప్రసాద్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్



బాబు తో కలిసి, విగ్రహాలకు పూలమాలవేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన





రాజ్యాంగం పరిపుష్టిగా పరిపూర్ణంగా ఉండడం వల్లనే ఈరోజు దేశంలో అంతర్ యుద్ధాలు జరగకుండా ఉన్నాయని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగమే లేకుంటే అంతర్యుద్ధాలు వచ్చేవని ఈ సందర్భంగా వెల్లడించారు. రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ జనవరి 26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే లను ఆదర్శంగా తీసుకొని పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. గొప్ప కార్యక్రమం అని అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శులు మంతెన లింగయ్య, బత్తుల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల క్రిష్టయ్య, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు ,కన్నం తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ నాయకులు నరసింహారెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మీపతి గౌడ్, జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, ఎంఏ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు రామస్వామి, న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జనగామ తిరుపతి, మాజీ కార్పొరేటర్ ములుకుంట్ల కృష్ణస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, జిల్లా కో కన్వీనర్లు దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుస్, పెగడపల్లి నారాయణ, పోగుల రంగయ్య, రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి నవాబ్, జిల్లా నాయకులు పొనుగంటి రాజనర్సు రామగిరి రమేష్,, జూలమోహన్, రవి వర్మ, పాలకుర్తి మండల అధ్యక్షులు ముల్కాల అశోక్, రామగుండం మండల సీనియర్ నాయకులు, ఉప్పులేటి పవన్ కుమార్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు పెరిక రవి, డాక్టర్ కొండ్ర దాస్, కలువల మహేందర్ పెద్దెల్లి రామస్వామి, మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య, నాయకులు కనుకుంట్ల నారాయణ, ఆసర్ల సదానందం పెద్దెల్లి రామస్వామి, రాజు నరసయ్య, కనకపాల్, ప్రసాద్, వేల్పుల రవీందర్, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సౌమ్యనాధుని సన్నిధిలో పీఠాధిపతులు.



నందలూరు,(జనం రిపోర్టర్ ):ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన, చారిత్రాత్మక నందలూరు లో కొలువైన శ్రీ సౌమ్యనాథ స్వామిని నేపాల్ పీఠాధిపతులు స్వామి రామకృష్ణ చారి, మాయువు, సీతాబాబా,తిరుపతి పీఠాధిపతులు సీమయాజుల స్వామి, బాలాజీ స్వామి, వీరితోపాటు సినీ ఇండస్ట్రీ గజ్జల శ్రీనివాస్, నేపాల్ మాజీ డీజీపీ సైలెంద్ర కుమార్ శ్రేష్ఠ శనివారం రాత్రి దర్శించుకున్నారు. వీరికి రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు,పోతురాజు మస్తానయ్య, నాగేశ్వరావు, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, సీనియర్ టిడిపి నాయకులు గంటా వాసుదేవయ్య పీఠాధిపతులకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, దర్శన భాగ్యం కలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హిమగిరి నాథ్ యాదవ్, టిడిపి నాయకులు మోడపోతుల రాము, తాటి సుబ్బరాయుడు, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్ ): చేవెళ్ల చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామంలో స్వామి వివేకానందజయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రావులపల్లి గ్రామంలో స్వామి వివేకానంద



గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రావులపల్లి మాజీ సర్పంచ్ గోటూరి రాంచంద్రయ్య గౌడ్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు అని, యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, మంచి మార్గంలో నడవాలని, దేశ సమగ్రతను కాపాడుతూ... ఎల్లవేళలా దేశ సేవకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి కావలి సత్యనారాయణ బుద్దనోల కుమార్ వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపినారు

## వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీ కార్యక్రమం..!!

### ముఖ్య అతిథిగా హాజరైన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం మరియు సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని వికారాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీకి లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు చైర్ పర్సన్ చేతుల మీదుగా ప్రైజ్ మనీ అందజేశారు. మొదటి బహుమతి పొందిన వారికి రూ.3,500, రెండో బహుమతి రూ.2,500, మూడో బహుమతి రూ.1,500, నాలుగో బహుమతి రూ.1,500, ఐదవ బహుమతి రూ.1,000 అందజేశారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణ ప్రజలకు చైర్ పర్సన్ జాతీయ యువజన దినోత్సవం మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ




కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాలే లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ యాస్కి సునీల్, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు మేడం లక్ష్మి, ఉపాధ్యక్షురాలు కుట్టి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి యాస్కి సువర్ణ, సహాయ కార్యదర్శి కుంచం శ్రీదేవి, కోశాధికారి పోకల మమత, న్యాయ నిర్ణేతలుగా కోత్తూరు జయశ్రీ, కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్ లు వ్యవహరించగా, ముగ్గుల పోటీల్లో ఆర్యవైశ్య సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈర్లపల్లి గ్రామంలో ఘనంగా మల్లన్న జాతర



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ):చేవెళ్ల చేవెళ్ల మండలం ఈర్లపల్లి గ్రామములో మల్లన్న జాతర కార్యక్రమం జరుగుచున్నవి ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో గ్రామంలో నుండి బోనాలతో పోతురాజుల విన్యాసాలతో శివశక్తులతో గ్రామంలో నుండి మల్లన్న గుడి వరకు గ్రామ ప్రజలు మరియు



ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు మండల నాయకులు గ్రామ ప్రజలకు యువకులు పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు

## ఆయిశెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు -2025.



గుంటూరు((జనం రిపోర్టర్ ): గుంటూరు పట్టణం తూర్పు నియోజకవర్గం నెహ్రూ నగర్ 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయి శెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) గార్లు ఆయి శెట్టి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నెహ్రూ నగర్ ఆరవ లైన్ లో జనవరి ఒకటవ తారీఖు నుండి ఘనంగా నిర్వహించబడుతున్నాయి.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో శ్రీమాన్ వింజమూరి ఆకాష్ శ్రీనివాసచార్యులు వేద పండితులు గారి పర్యవేక్షణలో శ్రీ




రంగనాయకి శ్రీ గోదా దేవి సహిత శ్రీ రంగనాథ స్వామి వారి ధనుర్మాస పూజలకు ఈనెల ఒకటవ తారీఖు నుండి 18వ తారీకు వరకు నిత్య కార్యక్రమాలు జరుగును. ప్రజలందరూ ఆయురారోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వార్ల ఆధ్వర్యంలో పూజలు,యాగాలు,హెూమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఈ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో భాగంగా మహిళల తో కోలాటం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను వీక్షించడానికి భారీగా ప్రజలు వచ్చారు.గుంటూరు పట్టణ ప్రజలందరూ ధనుర్మాస పూజలకు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవలసినదిగా మరియు సంక్రాంతి సంబరాలలో పాల్గొనవలసిందిగా కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను) తెలిపియున్నారు.



## నారే గూడెం ప్రణవి పుట్టినరోజు శుభాకాంక్షలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలోని నారే గూడెం గోవర్ధన్ వారి సతీమణి కవిత వారి కుమార్తె రెండవ సంవత్సరము నాటి ద్వితీయ సమాచార పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి కుటుంబ ఆత్మీయ సమ్మేళనానికి ఆ యొక్క కుమార్తె పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వారి ఆత్మీయ బంధువులు తాతగారు లక్ష్మణ్, నాగలక్ష్మి, అశ్విని,, బుచ్చయ్య, కిష్టమ్మ, గోవిందు, రాజేశ్వరి, శాన్వి, తన్వి, వారి ఆదేశాల ఆత్మీయ సమ్మేళనంగా నేడు పుట్టినరోజు శుభాకాంక్షలు..

# శత వసంతాల కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేటపాలెం(జనం రిపోర్టర్ ): శతవసంతాల ఉత్సవాలు జరుపుకున్న కళాశాలలో ఆదివారం 1998 -99 సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉత్సవంలా జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. సరిగ్గా 25 సంవత్సరాల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు జ్ఞాపకాలను విద్యార్థులకు గుర్తు చేశారు నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి నమస్కరిస్తూ గురువుల పాదాలు తాకి ఆశీస్సులుస్వీకరించారు.సుమారు 150 మంది విద్యార్థులకు కాను 120 మంది విద్యార్థులు 98-99 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఈఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి కుటుంబ సభ్యుల గురించి చెప్తున్న వారి కళ్ళల్లో భావోద్వేగం ఆనందభాష్పాలు కనిపించాయి బి బి హెచ్ జూనియర్ కళాశాల ఆవరణమొత్తం పండగ వాతావరణం మారింది.గురువులు కూడా మాకు ఎంతో





ఓపికతో సహనంతో మేము చేసే అల్లరిని భరిస్తూ మాకు జీవితం పట్ల సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలుసాధించాలని ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు 25 ఏళ్ల తరువాత పిల్లాపాపలతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన 16 మంది మహిళల ఆనందోత్సాహాలకు అవధులు లేవుఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు దాదాపుగా అందరూ హాజరవ్వడం విశేషం. ఉపాధ్యాయులందరికీ పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, జాయింట్ సెక్రటరీ బండ్ల రవీంద్రబాబు, ప్రిన్సిపల్ పలపర్తి బాలసుబ్రమణ్యం తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురువులందరినీ కూడా ప్రత్యేకంగా వారి ఇంటికి వెళ్లి ఆహ్వానించురు. చదువుకున్నటువంటి రోజుల్లో విద్యా కుసుమాలుగా ఉన్న మమ్మల్ని విద్య జ్యోతులుగా వెలిగించి పది మందికి వెలుగు చూపే మార్గంగా చేసినటువంటి ప్రతి గురువుని స్మరించుకుంటూ వారందరికీ సన్మానం చేయడం జరిగింది. ఈ కళాశాలలో వైస్ ప్రెసిడెంట్ కోడూరి ఏకాంబరేశ్వర బాబు, సెక్రెటరీ చల్లా వాసుదేవరావు, జాయింట్ సెక్రెటరీ రవీంద్రనాథ్ ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం మాకు ఎనలేని సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమం విజయపథంలో నడిపించడంలో దోహదపడ్డారు. ఈ కార్యక్రమంలో సహకరించి నటువంటి తోటి మిత్రులందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము రక్తసంబంధీకులే దూరమవుతున్నటువంటి





పరిస్థితులలో స్నేహితులు అందరం కలిసి కష్టనష్టాల్లో సుఖాల్లో అందరం కలిసి మెలిసి పాలుపంచుకుంటూ ఎవరికైనా కష్టం వచ్చినా సరే తోడుగా ఉండి వారికి సహాయ సహకారాలు అందించడం కూడా గత 25 సంవత్సరాల నుంచి జరుగుతుంది మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో జరుపుకోవాలని అందరినీ కలుపుకుంటూ సేవా కార్యక్రమాలు కూడా ముందుంటామని తెలిపారు. సమావేశానికి పాఠాలతో పాటు క్రమశిక్షణ నేర్పించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారందరూ ఒకే వేదిక మీద కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని, గతంలో వారు చదువుకున్న సమయంలో చేసిన అల్లరిని, ఉపాధ్యాయులతో ఉన్న సంబంధాలను, తోటి స్నేహితులతో ఉన్న గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.

మాతోటి విద్యార్థులకి మేము మా గ్రూప్ పెట్టిన తర్వాత మేము వారికి మా సహాయ సహకారాలు అందించడం జరిగింది తెలిపారు. ఒకరికి మెడికల్ నిమిత్తమై వాళ్ళకి యాక్సిడెంట్ అయితే వాళ్ళకి మెడికల్ ఎక్సపెన్సివ్స్ కోసం మేము అమౌంట్ వాళ్ళకి మేము అందించడం జరిగింది. అలాగే మా తోటి విద్యార్థి మాతో చదివిన అతనికి హార్ట్ సర్జరీ అయితే హార్ట్ కు సంబంధించి అతనికి మేము హార్ట్ సర్జరీ కోసం మేము హెల్ప్ చేయడం జరిగింది. అలాగే మరి ఇంకా మా ఫ్రెండ్స్ లో కొందరికి వాళ్ళ తల్లిదండ్రులని ఇద్దరినీ కోల్పోయారు మా ఫ్రెండ్ మాతో చదివిన ఇద్దరు భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకోవడం వలన మేము వారి పిల్లల చదువుల నిమిత్తం కొంత అమౌంట్ ని మేము కలెక్ట్ చేసి వారికి మేము ఫిక్స్ డిపాజిట్ చేసి ఒక అకౌంట్ ఓపెన్ చేసి ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది అలాగే మరి మా ఫ్రెండ్స్ లో ఎవరికి ఎలాంటి అవసరం ఏర్పడిన వాళ్లకు మేము అంటూ మా వంతు సహకారాన్ని మేము మా గ్రూప్ తరపున మా ఫ్రెండ్స్ తరఫున మేము కాంట్రిబ్యూట్ చేసుకొని వాళ్లకి మేము సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది ఎందు నిమిత్తం మా ఫ్రెండ్స్ అందరికీ మేము ఎంతగానో రుణపడి ఉన్నాం అన్ని దీనికి చాలా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్రతి స్నేహితులకి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా వారి తీపి గుర్తులుగా ఉపాధ్యాయులచే మెమొంటోళ్లు అందజేశారు. ఈ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమం జరగడానికి అహర్నిశలు కృషి చేసిన పత్తిపాటి బలరాం ,ముంగర రాంబాబు, గుత్తి ప్రదీప్, దేవన కిషోర్,లేళ్ల నాగ మల్లేష్,పేరిశెట్ల మల్లిఖార్జున, పృథ్వి నాగరాజు లను తోటి విద్యార్థిని విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బట్ట మోహన్ రావు,దోగుపర్తి బాల చంద్రమౌళి, పింజలా సాంబశివ రావు పింజలా రామ లింగేశ్వర రావు , పింజలా ప్రసాద్, చల్ల బాలసుబ్రమణ్యం, సజ్జ గురుమూర్తి, నూతక్కి యేసు దాసు, పింజలా వెంకటేశ్వర రావు , బుద్ది వీర భద్రయ్య , జి. పుష్పలత , ఎం . శేష గిరి రావు , జి. జోగేంద్ర బాబు , ఎం యేసు దాసు, బి. వీర గోపాల్ ,బి . మల్లికార్జున రావు , రాజా శేఖర్ ,. ఉమ్మిట్టి దక్షిణామూర్తి, పాటు పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.



## : నవాబుపేట మండలప్రజల అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ (జనం రిపోర్టర్ ): నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు. ప్రతి సంవత్సరంలో వచ్చే సంక్రాంతి శుభాకాంక్షలు అభినందనలతో నవాబుపేట మండల పడుతున్న వివిధ గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి గ్రామంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా అందరూ వారు ఆత్మ బంధువులతో ఈ పండుగను శుభ్రంగా జరుపుకోవాలని మరియు ఎలాంటి గొడవలు లేకుండా మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలు అందరూ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తో అందరూ ఆనందంగా జరుపుకోవాలని సామ వెంకట్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరం లోపల జనవరి కొత్త సంవత్సరంలో వచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆదర్శంగా తీసుకొని పండుకో నువ్వు ప్రతి గ్రామంలోపల అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎలాంటి గొడవలు లేకుండా ఇబ్బందులు కలగకుండా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మకర సంక్రాంతి రావడంతో ఎలాంటి ఇబ్బందులు పడకుండా నవాబుపేట మండల పరిధిని వివిధ గ్రామ ప్రజలందరూ ఈ యొక్క మకర సంక్రాంతి శుభాకాంక్షలు ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. నవాబుపేట మండలం పరిధిలోని ఏ గ్రామంలోని ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పండుగను దశలో ఉంచుకొని అందరూ ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. ఒకవేళ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయినటువంటి మేడిపల్లి వెంకటయ్య. బీ బ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ ఇక్బాల్. రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ ప్రసాద్ కుమార్. కొండల్ యాదవ్. వీరికి ఎలాంటి ఆదేశాలు ఉన్నా సమాచారాన్ని అందిస్తే వెంటనే నవాబుపేట మండల పరిధిలోని సమస్యలు తీర్చి దిద్దుతామని సామ వెంక రెడ్డి తెలిపారు. నవాబుపేట మండల కేంద్రంలోని గత 15 సంవత్సరాల నుండి బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నటువంటి సందర్భంగా పేద ప్రజలకు ఎలాంటి హాయ్ సహకారాలు అందలేనిర్భంగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అద్దంలో వచ్చినటువంటి శుభ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారే అన్ని విధాల ఆదుకునే విధంగా చేస్తామని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంక రెడ్డి తెలిపారు. వారు మాట్లాడిన ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య. బి బ్లాక్ అధ్యక్ష మధుసూదన్ రెడ్డి. మండల ఉపాధ్యక్షుడు ప్రదక్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి ఇచ్చిన ఆదేశాన్ని మేరకు మేమందరం ఎగతరిపై ఉన్నామని మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. వారిచ్చిన ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ చేవెళ్లే కాంసెన్సీ ఇన్చార్జి భీమ్ భరత్ మరియు చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అయినటువంటి కాలే యాదయ్య ను ఉన్నటువంటి సమస్యలను వారికి తెలిపి ఈ సమస్యను నెరవేరుస్తామని సామ వెంక రెడ్డి అన్నారు. నవాబుపేట మండల పరిధిలో వివిధ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాకు వెంటనే సమాచారము ఇచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి వధకు ఈ సమాచారాన్ని నెరవేర్చి అదేవిధంగా తెలంగాణ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్రంలోనే ఎలాంటి సమస్య లేకుండా ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేరుస్తామని నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంక రెడ్డి తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలతో మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తో నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండి ఈ యొక్క పండుగను ఆదర్శంగా ఉండే విధంగా జరుపుకోవాలని సామ వెంకట్ రెడ్డి తెలిపారు. నవాబుపేట మండల పరిధిలోని ఉన్నటువంటి వివిధ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అని కలిగిన వెంటనే నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయినటువంటి మేడిపల్లి వెంకటయ్య కు సమాచారం ఇవ్వవలసిందిగా ఆయన కోరినారు. సమాచారం ఇచ్చిన వెంటనే నవాబుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఉన్న సమస్యలు నెరవేరుస్తామని సామ వెంక రెడ్డి తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మండల పరిధిలోని మకర సంక్రాంతి శుభ సందర్భంగా 13, 14,15 తేదీల్లో జరిగే మకర సంక్రాంతి పండుగ సందర్భంగా అందరు పండుగను జరుపుకొని సుఖ సంతోషాలతో ఉండాలని వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంక రెడ్డి తెలిపారు.

## ప్రధాని రేసు నుండి తప్పుకుంటున్నా : అనితా ఆనంద్



ఒట్టావా : కెనడా ప్రధాని రేసు నుండి తప్పుకుంటున్నట్లు అనితా ఆనంద్ ప్రకటించారు. తాను లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా తదుపరి నాయకుడి రేసు నుండి వైదొలుగుతున్నానని ఆదివారం ఆమె ఓ లేఖలో ప్రకటించారు. ఒక్విల్లే పార్లమెంటు ఎంపిగా తిరిగి ఎన్నికవ్వాలని కోరుకోవడం లేదని పేర్కొన్నారు. తదుపరి ఎన్నికల వరకు పబ్లిక్ ఆఫీస్ హెూల్డర్‌గా తన బాధ్యతలను నిర్వర్తిస్తానని ఆ లేఖలో ప్రకటించారు. దేశానికి, సమాజానికి అనేక రూపాల్లో సేవ చేయవచ్చు. తమ లిబరల్ పార్టీ కోసం, ఒక్విల్లే కోసం, అన్నిటికంటే కెనడా కోసం తాను ఇక్కడ ఉంటానని సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యురాలిగా లిబరల్ టీమ్‌లోకి తనను స్వాగతించినందుకు, కీలకమైన కేబినెట్ పోర్ట్‌ఫోలియోలను అప్పగించినందుకు ప్రధాని ట్రూడోకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కెనడా హౌస్ ఆఫ్ కామన్స్‌లో, తమకు ప్రాతినిధ్యం వహించడానికి తనను ఎంపిక చేసినందుకు ఒక్విల్లే ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అధికార లిబరల్ పార్టీ కొత్త నేతను ఎన్నుకున్న తర్వాత కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తానని జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో ప్రధాని రేసులో అనితా ఆనంద్ పేరు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె కెనడా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## క్రౌడ్ ఫండింగ్ ప్రారంభించిన అతిషి




ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఖర్చు కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి, సీనియర్ ఆప్ నాయకురాలు అతిషి క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ప్రారంభించారు. "ఈ రోజు నేను కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల ప్రచారం కోసం క్రౌడ్ ఫండింగ్ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నాను. ఎన్నికల్లో పోరాడటానికి నాకు అవసరమైన ?40 లక్షలు, ఢిల్లీ ప్రజలు, దేశవ్యాప్తంగా ఉన్న వారందరూ నాకు మద్దతు ఇవ్వాలని నేను అభ్యర్థిస్తున్నాను. మీ మద్దతుతో, నేను కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తాను" అని ఆమె విలేకరుల సమావేశంలో అన్నారు. తాము పెద్ద ప్రైవేట్ పాఠశాలల నుండి డబ్బు తీసుకొని ఉంటే ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయలేకపోయేవాళ్లమని, తాము ప్రైవేట్ కంపెనీల నుండి డబ్బు తీసుకొని ఉంటే ఢిల్లీ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయలేకపోయేవాళ్లమని ఆమె అన్నారు.

## ఇదేనా రైతురాజ్యం: హరీష్‌రావు



సిద్ధిపేట జిల్లా: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మరోసారి ధ్వజమెత్తారు. రైతులకు అది చేస్తా.. ఇది చేస్తాం అని రైతులను ముంచాడన్నారు. ఆదివారం సిద్ధిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ' తెలంగాణ సీఎం రేవంత్.. రైతులను ముంచుండు, మోసం చేసిండు, ఇదే విషయంలో కాంగ్రెస్ నాయకుల్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన హామీని కూడా నిలబెట్టుకోలేదు.. చర్చకు సిద్ధం.ఎకరాకు రూ. 9 వేలు ఎగబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఎకరానికి రూ. 15 వేలు ఇచ్చే వరకూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నిలదీయండి. రేవంత్‌రెడ్డి మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని చెప్పి.. కౌలు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు. గొంతు మూగబోయింది. ఇదేనా రైతు రాజ్యం.. కౌలు రైతు రైతుబంధు ఎగబెట్టినందకుకు పాలాభిషేకం చేయాలా?, కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయాలి. ఎన్నికలు అప్పుడు మాటలు కోటలు దాటాయి.. ఇప్పుడు కోతలు పెడుతున్నారు. ఒక ఎకరం భూమి ఉన్నా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి. వారికి రూ. 12వేలు ఇవ్వాలి. ఐదు గంటలు ఉంటే వ్యవసాయ కూలీలకు ఇచ్చే పథకం వర్తించక నష్టపోతున్నారు. ఇదేమీ పథకం. మెడకాయ మీద తలకాయ ఉన్నవాడు ఇలా చేస్తాడా, మట్టి పనికి పోయే ఒక కోటి మందికి వ్యవసాయ కూలీ పథకం ఇవ్వాలి. చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. రేవంత్‌రెడ్డి రుణమాఫీ అయిపోయిందని సంకలు గుద్దుకుంటున్నారు. దీనికి సమాధానం చెప్పాలి. కనపడ్డ దేవుళ్ల మీద ఒట్టు పెడితివి. లక్ష రుణమాఫీ ఉన్న రైతులకు కూడా కాలేదు. నారాయణ ఖేడ్ రైతు భీముని అంజయ్య రుణమాఫీ కాలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రేవంత్‌రెడ్డిని అడిగితే గూండాలను నా ఇంటికి మీదకి పంపుతాడు. పంటల బీమా పథకం అటకెక్కింది. రూ. 15 వేల కోట్లు ఇంకా రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఏ ముఖం పెట్టుకుని పాలాభిషేకం చేయమంటారు' అని ప్రశ్నించారు హరీష్.

అందుకే ఈ దాడులు..

అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. అన్ని రంగాల్లో ప్రజలు దృష్టి మరల్చడానికి నా కార్యాలయం మీద, కేటీఆర్, అల్లు అర్జున్ మీద దాడులు చేస్తోంది. రేవంత్‌రెడ్డి హింస రాజకీయాలను ప్రోత్సహిస్తోంది. శాంతి భద్రతల సమస్యను రేవంత్‌రెడ్డి సృష్టిస్తున్నారు. శాంతి భద్రతల సమస్యను రేవంత్ సృష్టిస్తున్నారు' అని విమర్శించారు.

## ఎమ్మెల్యే సంజయ్, కౌశిక్‌రెడ్డిల మధ్య తోపులాట



కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, కౌశిక్‌రెడ్డి ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. 'నువ్వు ఎంత అంటే నువ్వు ఎంత' అనేంత స్థాయిలో వాగ్వాదం జరిగింది. జిల్లా సమీక్షా సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా పాడి కౌశిక్‌రెడ్డి అడ్డుకున్నారు. ఇంతకీ మీ పార్టీ ఎంటంటూ సంజయ్‌ను కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. దాంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది తీవ్రస్థాయికి చేరి ఇద్దరు తోసుకునేంతవరకూ వెళ్లింది. దాంతో కౌశిక్‌రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. ఇదంతా ముగ్గురు తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుల సమక్షంలో జరగడం శోచనీయం. కౌశిక్‌రెడ్డి బయటకొచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడుతూఊ. ' ఎమ్మెల్యే సంజయ్ అమ్ముడుపోయారు. సంజయ్‌కు ఎమ్మెల్యే పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేయాలి. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్లా అంటూ కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.

# మల్లన్నకే ప్రత్యేకం 'బండారి'

### నిర్వికార నిరహంకారుడు ఐనవోలు మల్లికార్జునుడు
### శతాబ్దాల సంప్రదాయం.. ఘనమైన చరిత్ర
### జనపదుల సంస్కృతే మల్లన్న ఆచారం
### పరంపరానుగతంగా కాపాడుకుంటున్న భక్తులు

ఐనవోలు: కాకతీయుల రాజధాని ఓరుగల్లులో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. రెండేళ్లకోసారి సమ్మక్క, సారలమ్మ జాతర, ఏటా సంక్రాంతి నుంచి ఉగాది వరకు మల్లన్న జాతరలు వైభవంగా జరుగుతాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మల్లన్న జాతరలు 13 ప్రదేశాల్లో జరుగుతాయి. ఐనవోలు మండల కేంద్రంలో జరిగే మల్లన్న జాతరకు విశిష్టత ఉంది. ఇక్కడి ఆలయం పురాతనమైనదే కాకుండా చారిత్రకంగా ప్రత్యేకతను నిలుపుకొంది. జాతర సందర్భంగా ఆలయంలో భక్తులు సమర్పించే బోనాలు, మొక్కుబడులు, ఒగ్గు పూజారులు వేసే పట్నాలు, అర్చకులు చేసే పూజలు.. భక్తుల నమ్మక వ్యవస్థ గత సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. మల్లన్న దేవుని మీద, ఆలయ చరిత్రపై ఉన్న మౌఖిక కథనాలు ప్రత్యేకత చాటుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐనవోలు గ్రామం వర్ధన్నపేట మండల పరిధిలో ఉండేది. జిల్లా, మండలాల పునర్విభజనలో బాగంగా ఐనవోలును నూతన మండలంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది హనుమకొండ జిల్లా పరిధిలో ఉంది. వరంగల్ బస్టాండ్ నుంచి 16 కిలోమీటర్ల దూరంలో ఆలయం ఉంది. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక తదితర ప్రాంతాలు, విదేశాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. భక్తులు బోనం, పట్నం, వరం పట్టడం తదితర మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఆది, బుధవారాలు మల్లన్నకు ప్రీతికరమని పండితులు చెబుతారు. కాగా, మకర సంక్రాంతి నుంచి ఉగాది వరకు జాతర జరుగుతుంది. ఆది, బుధవారాలు ఎక్కువ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. మిగిలిన రోజుల్లో సైతం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. జనవరి 12 నుంచి మార్చి 30 వరకు సంక్రాంతి జాతర, బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

### పట్నం మల్లన్నకే ప్రత్యేకం

శైవ ఆగమం ప్రకారం ఆలయంలో తమ్మల్ల, బ్రాహ్మణులు పూజలు నిర్వహిస్తున్నారు. పూర్వాచారం ప్రకారం స్వామి వారి మేలుకొలుపు ఒగ్గు పూజారులతోనే ప్రారంభమవుతుంది. పవళింపు సేవలు సైతం వీరితోనే ముగుస్తాయి. మల్లన్న ఆలయంలో ఒగ్గు పూజారులకు విశిష్ట స్థానం ఉంది. కర్ణాటకలో పుట్టిన ఖండేలు రాయుడు కర్ణాటక నుంచి మహారాష్ట్ర వరకు పరిపాలించాడని, ఆయన ఇద్దరి భార్యల్లో బలిజ మేడలమ్మ కర్ణాటక ప్రాంత వాసి కాగా, గొల్లకేతమ్మ మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ వాసిగా చెబుతారు. వీరే మల్లన్న క్షేత్రంలో ఉన్నట్లు ప్రజల భావనగా ఉంది. అందుకే గొల్ల, కురుమ, బలిజలకు ప్రాధాన్యం ఏర్పడింది. వీరే ఒగ్గు కథలు, పట్నాలు వేస్తూ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

శివసత్తుల విన్యాసాలు

జాతరలో ఆద్యంతం శివసత్తుల పూనకాలే కనిపిస్తాయి. శివసతులనే శివసత్తులుగా పిలుస్తున్నారు. శివునికి నాట్యమంటే ఇష్టం. స్త్రీలు శివుడిని కల్యాణం చేసుకునే సంప్రదాయం ఉంది. ఇక్కడ



మహిళలు బోనం ఎత్తుకుని నృత్యాలతో పూనకాలు చేస్తుంటారు. పురుషులు కూడా మహిళల వేషధారణలో నృత్యం చేస్తూ తన్మయత్వం పొందడం గమనార్హం.

### వరం పట్టడం.. టెంకాయ బంధనం

శివుడి వాహనం నంది. కోరికలు తీరితే భక్తులు కోడె(నంది)ను కడతారు. ఆలయం వెనుక భాగంలో వరం పడతారు. సంతానం కోసం టెంకాయ బంధనం, తొట్టెను కడతారు. ఎలాంటి దుష్టశక్తులు పట్టి పీడించకూడదని స్వామి వారికి మొక్కుకుంటారు. కొబ్బరికాయ, పసుపు, కుంకుమ, జాకెట్ ముక్కతో ముడుపు కడతారు. కోరికలు తీరిన తర్వాత ముడుపులు విప్పి మొక్కులు చెల్లిస్తారు.

### ఒడి బియ్యం.. శావలు

పసుపు, నూనెతో కలిపిన బియ్యమే ఒడి బియ్యం. పోక, కర్జూర, గొల్లకేతమ్మ, బలిజమేడలమ్మ అమ్మవార్లకు చీరలు, గాజులు, జాకెట్ ముక్కలను, స్వామి వారికి దోతి, కండువాను సమర్పిస్తూ ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకుంటారు. గండాలు తీరితే గండ దీపం పెడుతారు. తలపై దీపం పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. కొంతమంది కోరికలు తీరితే స్వామి వారికి శావ తీస్తారు. స్వామి వారి బేల విగ్రహాలు రథంలో ఉండగా భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణగా తిప్పడాన్నే శావ తీయడం అంటారు. కొంతమంది భక్తులు తలనీలాలు సమర్పిస్తారు.

### పుట్టమట్టికి ప్రాధాన్యం

స్వామి వారు పుట్టమట్టి రూపంలోనే మొదట కొలువయ్యాడని ఇక్కడి గొల్ల, కురుమలు, యాదవుల నమ్మకం. దీంతో మల్లన్నను ఇలవేల్పుగా భావించే గొల్ల, కురుమలు జాతరకు ముందు తమ ఇళ్లలో పుట్టమట్టితో మల్లన్న గద్దెలు నిర్మించుకుంటారు. రోజూ రాత్రి గద్దెలకు ప్రత్యేక పూజలు చేస్తారు. జాతర జరిగే రోజులు మద్యం, మాంసాహారం ముట్టకుండా స్వామివారి దర్శనం చేసుకుంటారు. బండారి రాసుకున్న భక్తులు కాకతీయుల నృత్య మండపంలో కొరడాల మధ్య నాట్యం చేయడం జాతరలో ప్రత్యేకం.

### పట్నంలో రకాలు

పట్నంలో ప్రధానంగా చెలక పట్నం, నజరు పట్నం ఉంటాయి. పెద్దపట్నం మాత్రం మహాశివరాత్రి నాడు నిర్వహిస్తారు. చెలకపట్నం అంటే.. భక్తులు ఆలయ ప్రాంగణంలో విడిది చేసే ప్రాంతంలో వేసేది. నజరు పట్నం స్వామి వారి ఎదురుగా ప్రతినెల మాస శివరాత్రి రోజు వేస్తారు. పట్నాలు మూడు రకాలుగా ఉన్నప్పటికీ.. చేయించుకునే వారి పూర్వీకులను స్తుతించడం, స్వామివారిని కీర్తించడం, కల్యాణం చేయడం ప్రధానంగా కనిపిస్తుంది. పట్నాలు వేసిన భక్తులు బోనాలు వండి స్వామి వారికి నైవేద్యం సమర్పిస్తారు.

### బోనాల సమర్పణ

కుంభాకారంలో ఉండే పాత్రల్లో బియ్యం, పాలు, బెల్లం, వంకాయ, గుమ్మడికాయ, చిక్కుడు కాయ, కాకరకాయతో పరమాన్నం వండుతారు. పచ్చి పులుసుతో కలిపి స్వామి వారికి నివేదన చేస్తారు. ఒగ్గు పూజారులు పాటల రూపంలో ఢమరుక నాధాల మధ్య దీవెనలు అందిస్తారు.

### తెల్లవార్లూ ప్రభబండ్ల ప్రదక్షిణ

ఏటా సంక్రాంతి పర్వదినం రోజు ప్రభ బండ్లు (ఎడ్ల బండ్లు) ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం ఆనవాయితీ. పరిసర ప్రాంతాల ప్రజలు సంక్రాంతి సమయంలో రైతులు మొదటి పంటను తీసుకున్న తర్వాత ఉత్సాహంగా తమ ఎడ్లబండ్లతో ఆలయానికి చేరుకుంటారు. మార్నేని వంశస్తులు రథాన్ని అందంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆలయానికి చేరుకుంటారు. ఆలయ తూర్పు కీర్తితోరణం నుంచి ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. మిగిలిన గ్రామాల నుంచి వచ్చిన ఎడ్లబండ్లు దానిని అనుసరిస్తాయి. రాత్రి ప్రభబండ్ల ముందు భక్తులు కోలాటాలు, నృత్యాలు చేస్తూ తెల్లవారే వరకు ప్రదక్షిణ చేస్తారు.

### బండారి పసుపు విశిష్టత

తెల్లబొట్టు (విబూది) పెటు కున్న వారితో మరణం ఉండకూడదని మణిమల్లాసు రులనే రాక్షసులు బ్రహ్మ నుంచి వరం పొందారు. దీంతో ఆ రాక్షసులను సంహరించేందుకు మల్లికార్జునస్వామి పసుపు(బండారి) బొట్టు పెట్టుకుని గజ్జెలలాగు తొడిగి జాలి ముసుగు వేసుకుని కొరడా, త్రిశూలం, ఢమరుకంతో ప్రత్యక్షమై రాక్షసులను సంహరించాడని భక్తుల నమ్మకం. దీంతో ఆలయంలో బండారికి ప్రాధాన్యం ఏర్పడింది. భక్తులు బండారిని తీసుకొచ్చి.. కొంత స్వామి వారికి సమర్పించి.. కొంత వెంట తీసుకెళ్లడం ఆనవా యితీగా వస్తోంది.

# 'అనంత' అజ్ఞానం




"ఏమంటివి ఏమంటివి ! జాతి నెపమున సూత సుతునకిందు నిలువ అర్హత లేదందువా? ఇది క్షాత్ర పరీక్షయేకాని, క్షత్రియ పరీక్షకాదే! ఇది కుల పరీక్షయేనందువా! నీ తండ్రి భరద్వాజుని జననమెట్టిది? మట్టికుండలో పుట్టితివి కదా! నీది యే కులము? అస్మత్ పితామహుడు గురకుల వద్ధుడైన ఈ శాంతనవుడు శివసముద్రుల భార్యయగు గంగా గర్భమున జనియించలేదా? ఈయినదే కులము? మా వంశమునకు మూల పురుషుడయిన వశిష్టుడు దేవవేశ్యగు ఊర్వశీ పుత్రుడు కాదా? మా వంశము ఏనాడో కులహీనమైనది. కాగా నేడు కులమూ కులమూ వ్యర్థ వాదమెందుకు?" అని నిండు సభలో దుర్యోధనుడు ఆచార్యులతో చరిత్రనంత తిరగేసి నిలదీస్తాడు. కుల సమాజం కూలిపోయి అందరూ సమానంగా బతకాలని కోరుకునే ఆధునికులందరికీ 'దాన వీర శూర కర్ణ' సినిమాలోని మాటలు ఎంతో ప్రేరణగా నిలుస్తాయి. ఉత్సాహాన్నిస్తాయి. సుయోధనుడూ కర్ణుని మధ్య మైత్రీ సంబంధాన్ని ఎంతో ఉదాత్తంగా చిత్రీకరించిన సినిమా అది. ఆనాటి ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. కానీ కుల వ్యవస్థను, వాటి పీడనను కాపాడుకోవాలనుకునే మనువాదులకు, దానికండగా ఉండే మతవాదులకూ చిర్రెత్తుకు వచ్చింది. అలాంటి సినిమాలు, పాత్రలూ హిందూ మతానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఇపుడు కొత్తగా గొంతునెత్తుకుని అక్కసును వెళ్లగక్కుతున్నారు. అలాంటి ఆక్రోశమే అనంత శ్రీరాంలో మనం చూస్తాం! మొన్నీమధ్య విజయవాడ సమీపంలో ఏర్పాటు చేసిన విశ్వహిందూ పరిషత్ వారి 'హిందూ శంఖారావం' సభలో ఈ సినిమా పాటల రచయిత పాల్గొని ప్రసంగించాడు. కర్ణుడి పాత్రను, ఇతిహాస, కావ్య పురాణాల పాత్రలను వక్రీకరిస్తున్నారని, హిందువుగా నేను సహించననీ గొంతు చించుకున్నాడు. కర్ణుని పాత్రను కల్కి సినిమాలో గొప్పగా చూపించడం, హిందూమతానికి తీవ్ర అపచారంగా బాధపడిపోయాడు. 'బ్రహ్మాండ నాయకుడు' అనే తెలుగు పదాన్ని అన్యమత దేవతలకు వాడరాదని, సినిమా పరిశ్రమలో హిందూ వ్యతిరేక శక్తులున్నారని కళా సాంస్కృతిక రంగంలో వైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశాడు. పాత్రల వ్యక్తీకరణలను సహించబోమని వీరంగం వేశాడు. వ్యాసుడు రాసిన భారతాన్ని ఏ పొల్లు పోకుండా కవిత్రయం అనువదించిందా? ఎన్నిరకాల భారత రామాయణాలు లేవుమనకు! ఎన్ని పిట్టకథల్ని చేర్చుకోలేదు! కావ్యపాత్రలమీద, కథమీద ఎన్నోరకాల విమర్శలు వచ్చాయి. కాలానుగుణంగా వ్యాఖ్యానించుకోవడమూ ఉంది. 'రామాయణ విషవక్షంలో రంగనాయకమ్మ హేతు విరుద్ధాంశాల నెన్నింటినో ఎత్తిచూపి విమర్శ చేసారు. అవి రచనలు, కావ్యాలు, మత గ్రంథాలు కాదు. సినిమాలను కూడా మత కళ్లద్దాలతో చూడటం, సినిమాల్లో పాటలు, మాటలు ఎలా రాయాలో, రాయకూడదో నిర్దేశించే ఉన్మాదంలోకి మునిగిపోయారు ఈ అనంత అజ్ఞాని. పురాణ పాత్రలను తీసుకుని ఆధునిక పాత్రలుగా మలచటం, నేటి నీతిని, ధర్మాన్ని బోధించడం ఎంతోకాలంగా ఉంది. కళాసాహిత్యా రంగంలోకి, సినిమారంగంలోకి ఈ మతతత్వ విద్యేషాలను తెచ్చే ప్రయత్నాన్ని ఈ అజ్ఞాని ద్వారా ఆరంభించారు సంఘీయులు. దీన్ని ఉన్మాద స్థాయికి తీసుకెళ్లాడు అతను. ఇంతకీ, అనంతుడు తను పాటలు రాసి సొమ్ము చేసుకోవటానికి హిందూ మత ఆచారాలను, విశ్వాసాలను తుంగలో తొక్కి పాటలు రాసాడని ఈ విశ్వ హిందూ పరిషత్తే ఆందోళనలు చేసిందొకప్పుడు. "దిగు దిగు దిగు నాగా, దివ్యా సుందరినాగా" అని నాగదేవత పాటను ఐటెం సాంగ్‌గా రాసిన అనంతుడే ఇప్పుడు అరచికేకలు పెడుతున్నాడు. డబ్బులకోసం బూతు పాటలు రాసి, ధర్మం కోసం ద్వేషం రెచ్చగొట్టటం అంటే ఇదే మరి! సినిమాల్లో ఎన్నో పౌరాణిక పాత్రలను ధరించి కష్ణుడంటే, రాముడంటే ఇతడేనన్న భావాన్ని కలిగించిన ఎన్టీ రామారావు ముస్లిం పాత్రలనూ పోషించి ఎన్నో ప్రశంసలందుకున్నారు. 'అందరికీ ఒక్కడే దేవుడు, కొందరికి రాముడు, కొందరికి రహీము, ఏ పేరున పిలిచినా దేవుడొక్కడే' అని పాటల్లో మత సామరస్యాన్ని, 'మానవుడే మహనీయుడు' అంటూ మానవశక్తిని ఉన్నతంగా వినిపించిన చిత్రసీమలో ఇంత విద్వేష విషాన్ని చిమ్మటం సహించరానిది. కర్ణుని గొప్పవానిగా చూపటమే హిందూ మతానికి ముప్పును తీసుకొస్తుందని, సినీ పరిశ్రమలో ఉన్న ఇతర మతస్తుల వల్ల అపచారం ఏర్పడుతుందన్న ప్రచారం అజ్ఞానికే చేతనయ్యేపని. 'భారతీయులందరూ నా సహోదరులు' అన్న మన ప్రతిజ్ఞా పాదం అర్థాన్ని రచయితకు అర్థం చేయించవలసే ఉన్నది. జాతి మత భేదాలు లేక సృజనశీలతతో నిర్మించుకున్నదే సినీ పరిశ్రమ. ఆ పరిశ్రమే శ్రీరాంనూ నిలబెట్టింది కూడా. పురాణేతిహాసాల కథలను, చిత్రాలను, పాత్రలను కుల, మతాలకతీతంగా ఆదరించి ఆస్వాదించినవాళ్లు తెలుగు ప్రజలు. ఇప్పుడు ఆ ప్రజల్లో చిచ్చురేపే విధంగా అనంతుడు ప్రసంగించడం ఆక్షేపణీయం. ఆయన ఏ ప్రయో జనాలు ఆశించి ఇందుకు పూనుకున్నాడో ప్రజలు అర్థం చేసుకుంటారు "మతములన్నియు మాసిపోవును జ్ఞానమన్నది నిలిచి వెలుగును" అన్న గురజాడ నినాదం నిజమై నిలబడుతుంది. కళా సజనలోకి కళంకిత వాదనలు తేవడాన్ని, కల్మషాలు పులమడాన్ని కళారంగం సహించదు.

# 2030 నాటికి లక్షలాది ఉద్యోగాలపై ఏఐ దెబ్బ



2030కృత్రిమ మేధస్సు(ఏఐ) విస్తరణ ప్రపంచవ్యాప్తంగా కార్మిక మార్కెట్ ను భారీగా దెబ్బ తీస్తుందని, ప్రపంచ కంపెనీలలో భారీ తొలగింపులకు దారితీస్తుందని బుధవారం ప్రచురించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ నివేదిక హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా వందలాది పెద్ద వ్యాపారాలను సర్వే చేసిన అధ్యయనం, ఏఐ కి పెరుగుతున్న సామర్థ్యాలకు ప్రతిస్పందనగా 2030 నాటికి 41 శాతం కంపెనీలు తమ శ్రామిక శక్తిని తగ్గించుకోవాలని యోచిస్తున్నాయని కనుగొంది. ఇంకా, 77 శాతం కంపెనీలు 2025 నుంచి 2030 వరకు మెరుగైన మానవ-యంత్ర సహకారం కోసం తమ ప్రస్తుత సిబ్బందికి నైపుణ్యాన్ని పెంచడానికి సిద్ధమవుతున్నాయి. దశాబ్దం చివరి నాటికి 170 మిలియన్ల కొత్త ఉద్యోగాలు స ృష్టించబడితే.. 92 మిలియన్ల ఉద్యోగాలు తొలగించబడతాయని నివేదిక అంచనా వేసింది. ఏఐ, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీలలో నైపుణ్యాలకు అధిక డిమాండ్ ఉంటుందని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది. "జనరేటివ్ ఏఐ మరియు వేగవంతమైన సాంకేతిక మార్పుల వంటి ధోరణులు పరిశ్రమలను, కార్మిక మార్కెట్లను పెంచుతున్నాయి. అపూర్వమైన అవకాశాలను, తీవ్ర నష్టాలను స ష్టిస్తున్నాయి" అని డబ్లుఇఎఫ్ లో "పని, వేతనాలు మరియు ఉద్యోగ సష్టి" విషయాల అధిపతి టిల్ లియోపోల్డ్ అన్నారు. ఏఐ, రోబోటిక్స్ మరియు ఇంధన వ్యవస్థలలో, ముఖ్యంగా పునరుత్పాదక ఇంధనం, పర్యావరణ ఇంజనీరింగ్‌లో పురోగతి ఈ రంగాలలో నిపుణుల పాత్రలకు డిమాండ్‌ను పెంచుతుందని డబ్ల్యూఈఎఫ్ తెలిపింది. ఏఐ, ఇతర సాంకేతిక ధోరణుల కారణంగా సంఖ్యలో అతిపెద్ద క్షీణతను ఎదుర్కొనే ఉద్యోగ వర్గాలను కూడా నివేదిక గుర్తించింది. వాటిలో సర్వీస్ క్లర్క్ లు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలు, పేరోల్ క్లర్క్ లు, గ్రాఫిక్ డిజైనర్లు ఉన్నారు. "వేగంగా తగ్గుతున్న టాప్ 10 ఉద్యోగ విభాగాల జాబితాలో గ్రాఫిక్ డిజైనర్లు, లీగల్ సెక్రటరీలు ఇద్దరూ ఉండటం, ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్ట్ యొక్క మునుపటి ఎడిషన్లలో కనిపించని మొదటి అంచనా. ఇది జెన్ ఏఐ కి జ్ఞాన పనిని నిర్వహించడానికి పెరుగుతున్న సామర్థ్యాన్ని వివరిస్తుంది" అని నివేదిక పేర్కొంది.ఏఐ ప్రభావం ఉద్యోగ స్థానభ్రంశానికి మించి విస్తరించిందని, మానవ ఉత్పత్తిని పూర్తిగా భర్తీ చేయకుండా పెంచడానికి సాంకేతికత సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుందని నివేదిక నొక్కి చెప్పింది.సృజనాత్మక ఆలోచన, స్థితిస్థాపకత, ఆవశ్యత మరియు చురుకుదనం వంటి "మానవ-కేంద్రీక త నైపుణ్యాలు" కీలకంగా కొనసాగుతాయని డబ్ల్యూఈఎఫ్ తేల్చింది. ఇంతలో, ఇటీవలి సంవత్సరాలలో ఉన్నత స్థాయి వ్యక్తులు, శాస్త్రవేత్తలు ఏఐ వల్ల కలిగే ప్రమాదాల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం, కంప్యూటర్ శాస్త్రవేత్త, రచయిత పాల్ గ్రాహం రచన కోసం ఏఐ ని ఉపయోగించడం వల్ల కొన్ని దశాబ్దాలలో ఎక్కువ మంది ప్రజలు నైపుణ్యాన్ని కోల్పోతారని హెచ్చరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం వల్ల కార్మిక మార్కెట్ గణనీయంగా మారుతుందని టి-బ్యాంక్ ఏఐ రీసెర్చ్ లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ లాబొరేటరీ అధిపతి డేనియల్ గావ్రిలోవ్ అన్నారు. మానవుడు చేయగలిగే ప్రతిదాన్ని ఏఐ చేయగలదు . యంత్రాలు దానిని బాగా చేయగలవని ఆయన అన్నారు. స్వల్ప, మధ్యస్థ కాలాలలో, ఉద్యోగులు పోటీతత్వాన్ని కొనసాగించడానికి ఏఐ నైపుణ్యాలను నేర్చుకోవాల్సి ఉంటుందని గావ్రిలోవ్ గుర్తించారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com